# జర్నలిస్ట్ డైరీ

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక :299 సోమవారం 29-6-2026 పేజీలు:8 వెల:3

https://www.epaperjournalistdiary.com/







# కూన కుమ్మేసింది

## భారత్‌పై ఐర్లాండ్ చారిత్రక విజయం

- రెండో టీ20లో 1 పరుగు తేడాతో గెలుపు
- 2-0తో సిరీస్ క్లీన్‌స్వీప్ చేసిన ఐర్లాండ్
- తిలక్ వర్మ అర్ధశతకం వృథా..
- టీ20ల్లో తొలిసారి భారత్‌పై సిరీస్ విజయం

ఐర్లాండ్ చరిత్ర సృష్టించగా, ప్రపంచ చాంపియన్‌కు దారుణ భంగపాటు. పేస్, బౌన్స్‌కు అనుకూలించిన పిచ్‌పై వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓటమిపాలైన టీమ్ ఇండియా టీ20 సిరీస్‌ను 0-2తో ఐర్లాండ్‌కు కోల్పోయింది. దీంతో పొట్టి ఫార్మాట్‌లో వరుసగా 12 సిరీస్ విజయాలు సాధించిన భారత్ జైత్రయాత్రకు పసికూన ఐర్లాండ్ బ్రేక్ వేసింది. ఐర్లాండ్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 154 పరుగులు చేయగా, హ్యారీ టెక్టర్ (53) అర్ధ సెంచరీతో రాణించాడు. ఛేదనలో తిలక్ వర్మ (55) అర్ధ సెంచరీతో పోరాడినా భారత్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 153 పరుగులే చేసింది. ఒక్క పరుగు తేడాతో ఐర్లాండ్ చేతిలో భారత్ ఓటమి పాలైంది. ఐర్లాండ్ చేతిలో భారత్‌కు ఇది తొలి సిరీస్ ఓటమి.



2లో



# అన్నదాతలకు అండగా 'ప్రజా ప్రభుత్వం'

- 30న చింతకానిలో సీఎం రేవంత్‌రెడ్డి రైతు ఆశీర్వాద సభ
- రైతులకు సంకెళ్లు వేసిన నాటి పాలకులా నేడు ముసలి కన్నీరు కార్చేది
- భారీ వర్షాలొచ్చినా సభ విజయవంతం కావడం ఖాయం
- ఏర్పాట్ల పరిశీలన అనంతరం మీడియాతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి -జూన్ 28:-(జర్నలిస్ట్ డైరీ)
రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సాహసోపేత నిర్ణయాలతో అన్నదాతలకు కొండంత అండగా నిలుస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురం గ్రామంలో ఈనెల 30వ తేదీ మంగళవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్న 'రైతు ఆశీర్వాద సభ' ఏర్పాట్లను పరిశీలించి ఆయన ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల భారీ బలగంతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ స్థలాలను అంగుళం అంగుళం వీక్షించి, వాతావరణ మార్పులను తట్టుకునేలా జర్మన్ హ్యాంగర్తో అద్భుతమైన వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు.

-మిగతా 2లో

## ఎస్ఎల్ బీసీ- డిండి ప్రాజెక్టులను

# పూర్తి చేస్తాం

### మూసీ ప్రక్షాళనే నా జీవిత లక్ష్యం

- నల్గొండలో రూ.1,306 కోట్ల హైవే పనులకు శంకుస్థాపన
- పేదల సంక్షేమమే నా జీవిత లక్ష్యం: సీఎం రేవంత్‌రెడ్డి
- ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలకు సిద్ధం..బీఆర్ఎస్, బీజేపీకి బహిరంగ సవాల్
- కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం
- ఆర్అండ్‌బీ, జాతీయ రహదారి పనులకు భారీ నిధులు
- తెలంగాణ భవిష్యత్తుకు పునాదులు వేస్తున్నాం:
- నల్లగొండలో 'ప్రజా పాలన- ప్రగతి పాలన' సభలో సీఎం రేవంత్ రెడ్డి

నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి
'నల్లగొండ జిల్లాకు సాగు నీరందించే ఎస్ఎల్‌బీసీ--డిండి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. మూసీ ప్రక్షాళనే నా జీవిత లక్ష్యం. తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమాన ప్రాధాన్యంతో ముందుకు తీసుకెళ్తున్నాం' అని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా కనగల్‌లో రూ.1,306 కోట్ల వ్యయంతో హ్యామ్ (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) విధానంలో చేపట్టనున్న ఆర్అండ్‌బీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ సమీపంలో నల్లగొండ--దేవరకొండ ప్రధాన రహదారిపై ఏర్పాటుచేసిన హ్యామ్ రోడ్డు ప్రాజెక్టు పైలాన్‌ను సీఎం ఆవిష్కరించారు. దాంతో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 6092.37 కిలోమీటర్ల మేర 441 రహదారుల విస్తరణ అభివృద్ధి పనులను అధికారికంగా ప్రారంభించారు. అనంతరం నల్లగొండ పట్టణంలో మంచినీటి పథకాన్ని ప్రారంభించారు.

-మిగతా 3 లో





## బంగారం కొనుగోళ్లు తగ్గించినందుకు

# ధన్యవాదాలు


- పశ్చిమాసియా సంక్షోభాన్ని కలిసికట్టుగా ఎదుర్కొంటున్నాం
- భద్రత స్వయం సమృద్ధి దిశగా భారత్
- 'మన్ కీ బాత్'లో ప్రధాని మోడీ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ -జూన్ 28:-(జర్నలిస్ట్ డైరీ)
పశ్చిమాసియా సంక్షోభంతో ఎదురైన ఉద్రిక్త పరిస్థితుల సమయంలో తాను చేసిన పలు సూచనలకు ప్రజల నుంచి మంచి స్పందన దక్కిందని ప్రధాని మోడీ అన్నారు. ఒక ఏడాది పాటు బంగారం కొనుగోళ్లను, విదేశీ ప్రయాణాలు తగ్గించుకోవాలని తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఆచరణలో పెట్టిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం ప్రసారమైన 135వ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అలాగే భారత్ సాధించిన పలు కీలక విజయాలను కూడా ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. పశ్చిమాసియా సంక్షోభాన్ని కలిసికట్టుగా ఎదుర్కొంటున్నట్టు ప్రధాని మోడీ తెలిపారు. ఉద్రిక్త పరిస్థితుల సమయంలో

-మిగతా 2లో

# పాకిస్థాన్ సైన్యంపై ఉగ్రదాడి..

2లో



- నలుగురు జవాన్‌లు మృతి..
- సైన్యం దాడిలో ఆరుగురు ఉగ్రవాదులు హతం..!
- కరాచీలోని సింధ్ రేంజర్ల స్థావరంపై భీకర ఉగ్రదాడి
- పేలుడు పదార్థాల వాహనంతో దాడికి పాల్పడిన ఉగ్రవాదులు
- దాడికి బాధ్యత వహించిన జమాత్-ఉల్-అహ్రార్ ఉగ్రసంస్థ



# మళ్లీ యుద్ధమేఘాలు!

- నౌకలపై ఇరాన్ దాడికి అమెరికా ప్రతిదాడులు
- ప్రతీకారంగా కువైట్, బహ్రెయిన్‌లపై ఐఆర్‌జీసీ ఎటాక్
- ఇరాన్ ఆనవాళ్లు కూడా ఉండవని ట్రంప్ వార్నింగ్

2లో

## ప్రజా సంక్షేమమే

# మా ఎజెండా


### మీ అవసరాలే మా ప్రాధాన్యత



- రహదారుల నిర్మాణ కార్యక్రమాన్ని ఒక పండుగల మొదలుపెట్టిన మంత్రి కోమటిరెడ్డి
- అనాటి ప్రభుత్వం అధికార అహంకారంతో ప్రజలను హింసించింది
- మానవీయ కోణంతో ప్రజల అవసరాలను ప్రభుత్వం చేపడుతోంది
- నల్లగొండ బహిరంగసభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి -జూన్ 28:-(జర్నలిస్ట్ డైరీ)
"ప్రజా సంక్షేమమే మా ఎజెండా.. ప్రజల అవసరాలే మా ఎజెండా. మీ సమస్యల పరిష్కారానికే ఈ ప్రజా ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తుంది" అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. నల్లగొండ ఎస్టీ కళాశాల మైదానంలో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ పట్ల నమ్మకంతో నిలబడిన నల్లగొండ, ఖమ్మం జిల్లాల ప్రజల రుణం తీర్చుకునేందుకే తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో రహదారుల అభివృద్ధి కోసం గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ నిధులు కేటాయించామని భట్టి విక్రమార్క తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రూ. 13 వేల కోట్లతో

-మిగత 2లో



## బంగ్లాదేశ్‌కు తప్పకుండా

# తిరిగి వెళ్తా

- ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసమే నా తిరుగు ప్రయాణం: హసీనా
- మరణశిక్షతో భయపడను.. రాజకీయ కక్షసాధింపేనని ఆరోపణ
- అవామీ లీగ్ మళ్లీ బలంగా పుంజుకుంటుందని హసీనా ధీమా
- బంగ్లాదేశ్‌లో ప్రజల ఆకాంక్షలే నా లక్ష్యం: షేక్ హసీనా
- బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా వెల్లడి

న్యూఢిల్లీ
రెండేళ్లకుపైగా ఇండియాలో ఆశ్రయం పొందుతున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కీలక ప్రకటన చేశారు. ఈ ఏడాది ఎలాగైనా తన స్వదేశం తిరిగి వెళ్తానని ప్రకటించారు. ఒకవైపు ఆమెకు ప్రాణహాని ఉన్నా, మరణశిక్ష విధించాలని డిమాండ్లతోపాటు ఆమె పార్టీపై నిషేధం ఉన్నా తను మాత్రం ఈ ఏడాది బంగ్లాదేశ్ తిరిగి వెళ్తానని చెప్పారు. ఆమె పార్టీ అవామీ లీగ్ ఈ ఏడాది జూన్ 23న 77 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలో ఇండియాలోని ఒక మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కీలక విషయాలు వెల్లడించారు.'నేను బంగ్లాదేశ్ తిరిగి వెళ్లడం నా వ్యక్తిగతమైన లక్ష్యం కోసం కాదు. అది బంగ్లాదేశ్ ప్రజల రాజకీయ ఆకాంక్షల కోసం. అక్కడ ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడం కోసం. విముక్తి కోసం జరిగిన పోరాట స్ఫూర్తి కోసం. చట్టాన్ని పరిరక్షించేందు కోసం నేను వెళ్తా. నేను అధికారం కోసం రాజకీయాలు చేయను. బంగ్లాదేశ్ ప్రజల సంక్షేమం కోసం, వారి ఆకాంక్షల్ని నెరవేర్చడం కోసం, బంగ్లా జాతిపిత బంగబంధు షేక్ ముజిబర్ రహమాన్ కలలుగన్న సోనార్ బంగ్లాను సాధించడం కోసమే రాజకీయాలు చేస్తా" అన్నారు. తనకు అక్కడి కోర్టు మరణ శిక్ష విధించడంపై

-మిగతా 2 లో



## పల్స్‌పోలియో

# విజయవంతం

- 38.95 లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కలు పంపిణీ
- రాష్ట్రంలో 95.1 శాతం పూర్తి
- నేడు, రేపు డోర్ టూ డోర్ క్యాంపెయిన్

హైదరాబాద్ -జూన్ 28:-(జర్నలిస్ట్ డైరీ)
రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం జయప్రదమైంది. రాష్ట్రంలో 0-5 ఏండ్ల లోపు పిల్లలు 40,97,749 మంది ఉంటారని అంచనా వేయగా, అందులో 38,95,550 మంది (95.1 శాతం) చిన్నారులకు తొలి రోజే పోలియో చుక్కల పంపిణీ పూర్తయింది. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన పల్స్ పోలియో బూత్‌లకు పెద్ద ఎత్తున తల్లిదండ్రులు తమ చిన్నారులను తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించడం పట్ల హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. ప్రజల సహకారం, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో కార్యక్రమం

-మిగతా 2 లో

### బంగారం కొనుగోళ్లు తగ్గించినందుకు
# ధన్యవాదాలు

మొదటి తరువాయి

తాను చేసిన పలు సూచనలకు ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని చెప్పారు. తన పిలుపులకు కేవలం మద్దతు ఇవ్వడమే కాకుండా, వాటిని ఆచరణలో పెట్టడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తాను ప్రజలను బంగారం కొనుగోళ్లు తగ్గించాలని, ఇంధన వినియోగాన్ని నియంత్రించాలని చేసిన విజ్ఞప్తులకు దేశ ప్రజలు సానుకూలంగా స్పందించారని చెప్పారు. కార్‌పూలింగ్, ఇంధన పొదుపు, విదేశీ ప్రయాణాల తగ్గింపు వంటి చర్యలు దేశ ఆర్థిక వ్యవస్థకు, పర్యావరణానికి మేలు చేస్తున్నాయన్నారు. పశ్చిమాసియా ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా ఇచ్చిన సూచనలకు ప్రజలు సహకరించడం దేశ ఐక్యతకు నిదర్శనమని చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతోనే దేశం ఇలాంటి సంక్షోభ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనగలదని ప్రధాని మోడీ అన్నారు. దేశ భద్రత స్వయం సమృద్ధి దిశగా భారత్ వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు.

2026 తొలి ఆరు నెలలు ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో... ఈ కాలంలో భారత్ అనేక రంగాల్లో గొప్ప విజయాలు సాధించిందని గుర్తు చేశారు. ముఖ్యంగా రక్షణ రంగంలో వచ్చిన పురోగతి దేశ ప్రజలందరికీ గర్వకారణమని ఆయన వివరించారు. స్వదేశీ ఉత్పత్తులు, ఆధునిక సాంకేతికత, బలమైన రక్షణ వ్యవస్థలతో భారత్ త్వరితగతిన ఆత్మనిర్భరత వైపు దూసుకుపోతోందని స్పష్టం చేశారు. ఇక ఇటీవల జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవం గురించి కూడా ప్రధాని ప్రస్తావించారు. ప్రపంచవ్యాప్తంగా 2,500కు పైగా ప్రదేశాల్లో వివిధ యోగా కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. నలంద విశ్వవిద్యాలయం చేపడుతున్న వినూత్న కార్యక్రమాలను ప్రధాని ప్రశంసించారు.

# పాకిస్థాన్ సైన్యంపై ఉగ్రదాడి..

**-నలుగురు జవాన్‌లు మృతి..**
**-సైన్యం దాడిలో ఆరుగురు ఉగ్రవాదులు హతం..!**
**-కరాచీలోని సింధ్ రేంజర్ల స్థావరంపై భీకర ఉగ్రదాడి**
**- పేలుడు పదార్థాల వాహనంతో దాడికి పాల్పడిన ఉగ్రవాదులు**
**- దాడికి బాధ్యత వహించిన జమాత్-ఉల్-అహ్రార్ ఉగ్రసంస్థ**




న్యూఢిల్లీ,
పాకిస్థాన్‌లోని కరాచీ నగరంలో భీకర ఉగ్రదాడి జరిగింది. నగరంలోని సింధ్ రేంజర్ల స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు జరిపిన ఆత్మాహుతి దాడి, కాల్పుల ఘటనలో నలుగురు సైనికులు ప్రాణాలు కోల్పోయారు. భద్రతా బలగాలు జరిపిన ఎదురుకాల్పుల్లో ఆరుగురు ఉగ్రవాదులు హతమవగా, మరొకరిని సజీవంగా పట్టుకున్నారు. కరాచీలోని గులిస్తాన్ ఎజాహర్ ప్రాంతంలో ఉన్న సింధ్ రేంజర్ల ప్రధాన కార్యాలయంపై ఉగ్రవాదులు పేలుడు పదార్థాలతో నిండిన వాహనంతో దూసుకొచ్చారు. స్థావరాన్ని ఢీకొట్టి వాహనాన్ని పేల్చేవేసిన వెంటనే, మిగిలిన ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. అప్రమత్తమైన భద్రతా బలగాలు వెంటనే ఎదురుదాడికి దిగడంతో ఆ ప్రాంతం మొత్తం కాల్పుల మోతతో దద్దరిల్లింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రత్యేక పోలీసు బలగాలు, కమాండోలను రంగంలోకి దించారు. ఈ దాడికి తామే బాధ్యులమని తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపి) నుంచి విడిపోయిన 'జమాత్-ఉల్-అహ్రార్' అనే ఉగ్రవాద సంస్థ ప్రకటించుకుంది. పాకిస్థాన్‌లో భద్రతా బలగాలపై ఇటీవలి కాలంలో దాడులు పెరిగిన నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ దాడిపై సింధ్ ముఖ్యమంత్రి సయ్యద్ మురాద్ అలీ షా తీవ్రంగా స్పందించారు. ఘటనపై సమగ్ర విచారణ జరపాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రస్తుతం భద్రతా బలగాలు ఆ ప్రాంతాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుని, కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఈ ఘటనలో సామాన్య పౌరులెవరూ గాయపడలేదని అధికారులు ప్రాథమికంగా తెలిపారు.

# మళ్లీ యుద్ధమేఘాలు!

- నౌకలపై ఇరాన్ దాడికి అమెరికా ప్రతిదాడులు
- ప్రతీకారంగా కువైట్, బహ్రెయిన్‌లపై ఐఆర్‌జీసీ ఎటాక్
- ఇరాన్ ఆనవాళ్లు కూడా ఉండవని ట్రంప్ వార్నింగ్

, నేషనల్ బ్యూరో:



పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. అమెరికా, ఇరాన్ దేశాల మధ్య ఇటీవల తాత్కాలిక కాల్పుల ఒప్పందం జరిగినప్పటికీ.. మళ్లీ పరిస్థితులు మొదటికే వచ్చేలా కనిపిస్తున్నాయి. ఇరాన్ ఓ నౌకపై దాడి చేసి కాల్పుల విరమణను ఉల్లంఘించిందని ఆరోపిస్తూ అమెరికా భీకర దాడులు చేసింది. దీనికి ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) కూడా గట్టిగానే బదులు ఇచ్చింది. కువైట్, బహ్రెయిన్‌లోని అమెరికా స్థావరాలపై డ్రోన్లు, క్షిపణులతో దాడులకు దిగింది. అమెరికా ఇంకా తన దాడులను కొనసాగిస్తే యుద్ధాన్ని ముగించడానికి జరుగుతున్న చర్చలు పూర్తిగా నిలిచిపోతాయి అని ఇరాన్ హెచ్చరించింది.

**చమురు ట్యాంకర్ పై దాడి చేసినందుకే..**

ఖతార్ నుంచి బయలుదేరి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నౌకాశ్రయానికి హోర్ముజ్ జలసంధి గుండా వెళ్తున్న ఓ అంతర్జాతీయ నౌకపై గత శనివారం తెల్లవారుజామున ఇరాన్ డ్రోన్లతో దాడి చేసింది. ఈ దాడితో ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని ట్రంప్ ఆగ్రహించగా.. అమెరికా ప్రతిగా దక్షిణ ఇరాన్‌లోని సిరిక్ ప్రాంతంలో దాడులకు దిగింది. ఇందులో సిరిక్, బందర్-ఏ లెంఘా. కేశ్ ఐలాండ్‌లోని ఇరాన్ స్థావరాలపై అమెరికా యుద్ధ విమానాలు బాంబుల వర్షం కురిపించాయి. అలాగే కేశ్ దీవుల్లో ఉన్న ఇరాన్ నిఘా వ్యవస్థలు, క్షిపణి, డ్రోన్ నిల్వ కేంద్రాలు, కోస్టల్ రాడార్ సైట్లపై దాడులు చేసింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని గౌరవించే అవకాశం ఇరాన్‌కు లభించిందని, కానీ కీడు నౌకపై దాడి చేసి ఆ దేశం దానిని వదులుకుందని అమెరికా సైన్యం తెలిపింది.

**ఇరాన్ ఎదురుదాడులు..**

అమెరికా చేసిన దాడులకు ప్రతీకారంగా ఐఆర్‌జీసీ ఎదురుదాడులకు దిగింది. బహ్రెయిన్, కువైట్‌లో ఉన్న అమెరికా స్థావరాలపై దాడులు చేసింది. బహ్రెయిన్‌లోని అమెరికా నేవీకి చెందిన 5వ ఫ్లీట్ బేస్‌ను టార్గెట్ చేసుకొని క్షిపణి దాడి చేసింది. దీంతో ఆ దేశవ్యాప్తంగా సైరన్లు మోగాయి. ఓ క్షిపణి రాజధాని మనామాలోని ఒక నివాస భవనాన్ని తాకడంతో కొంత ధ్వంసం అయ్యింది. అలాగే కువైట్‌లోని అమెరికా మెయిన్ ఆర్మీ బేస్ అయిన అలీ అల్-సలేంపై ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. అయితే కువైట్ ఎయిర్ డిఫెన్స్ వాటిని గాలిలోనే పేల్చేశాయి.

**ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్**

ఇరాన్ దాడులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇరాన్ పదే పదే ఉల్లంఘిస్తోందని మండిపడ్డారు. ఇక తాము శాంతియుతంగా ఉండలేమని అసహనం వ్యక్తం చేశారు. తాము సైనిక పరంగా మొదలుపెట్టిన పనిని పూర్తి చేయాల్సి వస్తుందని అన్నారు. అదే జరిగితే ఇక ఇరాన్ ఉనికే ఉండదని, దాని ఆనవాళ్లు భూమిపై కనిపించవని సీరియస్‌గా హెచ్చరించారు.

# కూన కుమ్మేసింది

**-రెండో టీ20లో 1 పరుగు తేడాతో గెలుపు**
**-2-0తో సిరీస్ క్లీన్‌స్వీప్ చేసిన ఐర్లాండ్**
**-తిలక్ వర్మ అర్ధశతకం వృథా..**
**-టీ20ల్లో తొలిసారి భారత్‌పై సిరీస్ విజయం**

**ఐర్లాండ్ చరిత్ర సృష్టించగా, ప్రపంచ చాంపియన్‌కు దారుణ భంగపాటు. పేస్, బౌన్స్‌కు అనుకూలించిన పిచ్‌పై వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓటమిపాలైన టీమ్ ఇండియా టీ20 సిరీస్‌ను 0-2తో ఐర్లాండ్‌కు కోల్పోయింది. దీంతో పొట్టి ఫార్మాట్‌లో వరుసగా 12 సిరీస్ విజయాలు సాధించిన భారత్ జైత్రయాత్రకు పసికూన ఐర్లాండ్ బ్రేక్ వేసింది. ఐర్లాండ్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 154 పరుగులు చేయగా, హ్యారీ టెక్టర్ (53) అర్ధ సెంచరీతో రాణించాడు. ఛేదనలో తిలక్ వర్మ (55) అర్ధ సెంచరీతో పోరాడినా భారత్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 153 పరుగులే చేసింది. ఒక్క పరుగు తేడాతో ఐర్లాండ్ చేతిలో భారత్ ఓటమి పాలైంది. ఐర్లాండ్ చేతిలో భారత్‌కు ఇది తొలి సిరీస్ ఓటమి.**



బెల్‌ఫాస్ట్

ఐర్లాండ్ అద్భుతం చేసింది. టీ20 ప్రపంచ చాంపియన్ టీమ్ ఇండియాపై చారిత్రక సిరీస్ విజయం సాధించింది. మూడు రోజుల వ్యవధిలో భారత్‌పై రెండు సార్లు విజయం సాధించిన ఐర్లాండ్ 2-0తో టీ20 సిరీస్‌ను ఏకంగా క్లీన్‌స్వీప్ చేసింది. ఐర్లాండ్ క్రికెట్ చరిత్రలోనే ఆ జట్టుకు ఇదే అతిపెద్ద విజయం. ఆదివారం బెల్‌ఫాస్ట్‌లో జరిగిన రెండో టీ20లో ఆతిథ్య ఐర్లాండ్ 1 పరుగుల తేడాతో గెలుపొందింది. 155 పరుగుల ఛేదనలో భారత్ చతికిల పడింది. వైస్ కెప్టెన్ తిలక్ వర్మ (55, 46 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ సెంచరీతో పోరాడిన ఫలితం లేకపోయింది. ఓపెనర్లు సంజు శాంసన్ (0), అభిషేక్ శర్మ (0) సున్నా పరుగులకే అవుటవగా.. ఇషాన్ కిషన్ (12), శ్రేయస్ అయ్యర్ (10) బాధ్యతగా ఆడటంలో విఫలం అయ్యారు. తిలక్ వర్మ ఓ ఎండ్‌లో నిలబడినా.. అక్షర్ పటేల్ (14), శివం దూబె (20), సూర్యాన్ష్ షెడ్గె (1) ఆశించిన సహకారం అందించలేదు. ఆఖర్లో హర్షిత్ రానా (21), ప్రిన్స్ యాదవ్ (6 నాటౌట్) పోరాడినా భారత్‌కు భంగపాటు తప్పలేదు. పవర్‌ప్లే, మిడిల్ ఓవర్లలో భారత్‌పై పైచేయి సాధించిన ఐర్లాండ్.. అద్వితీయ విజయంతో స్వదేశంలో క్రికెట్ అభిమానుల సంబురాలకు తెరతీసింది.

**రాణించిన టెక్టర్**

వర్షం అంతరాయం కలిగించిన మ్యాచ్‌లో టాస్ నెగ్గిన భారత్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. పేసర్లు అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రానాలు ఓపెనర్లను అవుట్ చేసి బ్రేక్ అందించినా.. ఆతిథ్య ఐర్లాండ్ పవర్‌ప్లేలో 44 పరుగులు చేసింది. టిమ్ టెక్టర్ (5), రాస్ అడైర్ (16)లు ఎదురుదాడికి ప్రయత్నించినా వికెట్లు నిలుపుకోలేదు. హ్యారీ టెక్టర్ (53), కెప్టెన్ లోర్కాన్ టకర్ (15)తో కలిసి 27 పరుగులు జోడించాడు. టకర్‌ను ప్రిన్స్ యాదవ్ సాగనంపినా.. బెన్ కాలిట్జ్ (37) జతగా టెక్టర్ జోరందుకున్నాడు. ఈ ఇద్దరూ నాల్గో వికెట్‌కు 44 బంతుల్లోనే 65 పరుగులు చేశారు. వర్షంతో ఇన్నింగ్స్‌కు అంతరాయం కలిగినా.. టెక్టర్ జోరు తగ్గలేదు. ఐదు ఫోర్లు, ఓ సిక్సర్‌తో 44 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించిన టెక్టర్.. బౌలింగ్‌కు అనుకూలించిన పిచ్‌పై ఐర్లాండ్‌కు మంచి స్కోరు అందించాడు. ఆఖర్లో జార్జ్ డాకరెల్ (19) సైతం రాణించాడు. దీంతో 20 ఓవర్లలో 8 వికెట్లకు ఐర్లాండ్ 154 పరుగులు చేసింది. భారత బౌలర్లలో అరంగేట్ర పేసర్ ప్రిన్స్ యాదవ్ (3/22), శిం దూబె (2/25), అర్ష్‌దీప్ సింగ్ (2/35) రాణించారు.

# అన్నదాతలకు అండగా 'ప్రజా ప్రభుత్వం'

మొదటి తరువాయి

**వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో పైసలు**

అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో భారీ వర్షాల సూచనలు ఉన్నప్పటికీ, ఏ విపత్తు ఎదురైనా ఈ సభ అనుకున్న దానికంటే డబుల్, త్రిబుల్ సక్సెస్ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. గత రెండున్నరేళ్లుగా ఈ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి మాటను అక్షరాలా నిలబెట్టుకుంటూ రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో క్యాబినెట్ సాహసోపేత నిర్ణయం తీసుకుని, వర్షాలకు తడిసిన ధాన్యాన్ని సైతం మానవీయ కోణంలో కొనుగోలు చేసినదని గుర్తుచేశారు. కేవలం కొద్దిరోజుల కొద్దిగా, కొన్న వారం రోజుల లోపులే రైతుల అకౌంట్లో పైసలు వేసిన నిఖార్సైన రైతు పక్షపాత ప్రభుత్వం ఇది అని కొనియాడారు.

**రైతు ద్రోహులే నేడు కపట ప్రేమకు ముసుగు!**

గత పదేళ్ల పాలకుల తీరుపై మంత్రి పొంగులేటి తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. కేంద్ర, రాష్ట్రాల్లో గతంలో అధికారంలో ఉన్నవాళ్లు నేడు ఈ ప్రభుత్వంపై అనవసరంగా అలవాటు, చవకలు వేతుతున్నారని మండిపడ్డారు. ప్రజలు తమ వైపు చూడటం లేదని క్షేత్రస్థాయిలోనే వాళ్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. "ఇదే ఖమ్మం పట్టణంలో గతంలో వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు, రైతుల కష్టాలు పట్టించుకోకుండా, నడిరోడ్డుపై అన్నదాతలకు సంకెళ్లు వేసి జైలుకు పంపించిన దుర్మార్గాన్ని ఈ జిల్లా ప్రజలు ఎప్పటికీ మరవరు. నాటు రైతులను ఎప్పటికి, హింసించిన వాళ్లే.. నేడు మొసలి కన్నీరు కారుస్తూ కపట ప్రేమ ఒలకపోస్తున్నారు. ఈ రాజకీయ డ్రామాలను రైతులందరూ గమనిస్తూనే ఉన్నారు" అని హెచ్చరించారు. జిల్లా సీనియర్ నేత, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యేలందరినీ కలుపుకుని ఈ సభను ఒక చారిత్రాత్మక విజయంగా మలుస్తామన్నారు.

# ఎస్ఎల్ బీసీ- డిండి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం

మొదటి తరువాయి

తర్వాత నల్లగొండలోని ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించిన 'ప్రజాపాలన--ప్రగతిపాలన' బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. మూసీ నది ప్రక్షాళనను తన జీవిత లక్ష్యంగా తీసుకొని అమలు చేస్తున్నానని తెలిపారు. తెలంగాణ భవిష్యత్‌కు అవసరమైన మౌలిక సదుపాయాల నిర్మాణంలో ప్రభుత్వం వెనుకడుగు వేయదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో నల్లగొండ జిల్లా త్యాగాలు చిరస్మరణీయమని తెలిపారు. తొలి ఉద్యమంలో మంత్రి పదవిని త్యజించిన కొండా లక్ష్మణ్ బాపూజీ, మలి ఉద్యమంలో మంత్రి పదవికి రాజీనామా చేసి ఆమరణ నిరాహార దీక్ష చేసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి సేవలను కొనియాడారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన శ్రీకాంతాచారి, కానిస్టేబుల్ కిష్టయ్య, యాదయ్య తదితర అమరవీరులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలకు సిద్ధం

కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఎప్పుడైనా ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించేందుకు సిద్ధమని సీఎం ప్రకటించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలన, బీజేపీ కేంద్ర పాలన, కాంగ్రెస్ రెండున్నరేండ్ల పాలన, ఎన్నికల హామీల అమలుపై బహిరంగ చర్చకు రావాలని బీఆర్ఎస్, బీజేపీకి సవాల్ విసిరారు. గత ప్రభుత్వాలు ఇవ్వని లక్షలాది కొత్త రేషన్ కార్డులను తమ ప్రభుత్వం జారీ చేసిందని తెలిపారు. సంవత్సరానికి రూ.16 వేల కోట్ల వ్యయంతో 3.28 కోట్ల మంది పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడే సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టామని, ఒక్కో లబ్ధిదారునికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాలు పేద కుటుంబాలకు మేలు చేస్తున్నాయని అన్నారు.

ఉద్యమం పేరుతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్.. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని ఆరోపించారు. రూ.69 వేల కోట్ల అప్పుతో ఉన్న రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్లకు పైగా అప్పుల్లోకి నెట్టారన్నారు. కట్టిన మూడు సంవత్సరాల్లోనే కాళేశ్వరం ప్రాజెక్టు దెబ్బతినడం గత ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఉద్యమ త్యాగాల పేరుతో కుటుంబ పాలనకు శ్రీకారం చుట్టి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు, అందుకే ప్రజలు వారిని తిరస్కరించి కాంగ్రెస్‌కు పట్టం కట్టారని తెలిపారు.

రైతుల కోసం రూ.1.56 లక్షల కోట్లు

రైతు రుణమాఫీ, రైతు భరోసా, పెట్టుబడి సాయం, బోనస్, వరి కొనుగోళ్లతో రైతులకు అండగా నిలిచామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 30 నెలల్లో రైతుల కోసం రూ.1.56 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేశామని చెప్పారు. దేశంలో అత్యధిక వరి ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ నిలవగా, అందులో నల్లగొండ జిల్లా మొదటి స్థానంలో ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు నాణ్యమైన విద్యతో పాటు బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజనం, సాయంత్రం అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ గురుకులాలను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో కూడా మెరుగైన వైద్య సేవలందిస్తున్నామని అన్నారు. ?

## ప్రజా సంక్షేమమే మా ఎజెండా..

మొదటి తరువాయి

పక్కా రోడ్లకు భూమిపూజ కార్యక్రమం జరగగా, తెలంగాణ రాష్ట్రంలో సెంట్రల్ రోడ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (సీఆర్ఐఎఫ్) నిధులు రూ. 13,000 కోట్లు, ఇతర ప్లాన్ బడ్జెట్లతో రూ. 10,000 కోట్లు ఇలా ఇతర మంజూరులను కలుపుకుని దాదాపు రూ. 23,000 కోట్లతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రహదారుల నిర్మాణ కార్యక్రమాన్ని ఒక పండుగలా మొదలుపెట్టారని కొనియాడారు. ఈ రూ. 23 వేల కోట్లతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పథకాల ద్వారా మొత్తంగా దాదాపు రూ. 90,000 కోట్లతో రాష్ట్రంలో రహదారుల నిర్మాణానిపై దృష్టి సారించడం, ఇన్ఫ్రాస్ట్రక్చర్ను పెద్దఎత్తున అభివృద్ధి చేసే కార్యక్రమాలకు నాంది పలకడం, ఇది తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు అద్భుతమైన పునాదులు వేసే కార్యక్రమని అభివర్ణించారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛలైన ఎస్ఎల్బీసీ, డిండి, నక్కలగండి ప్రాజెక్టులను దశాబ్ద కాలం పాటు పరిపాలించిన ఆ ప్రభుత్వం పూర్తిగా గాలికీ వదిలేసిందని విమర్శించారు. ప్రస్తుత ఇరిగేషన్ శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిని కలిసి, 'ఈ ప్రాంతం తీవ్రంగా వెనుకబడి ఉంది, ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదురుచూస్తున్న ఎస్ఎల్బీసీ, డిండి ప్రాజెక్టులను పూర్తి చేయాల్సిన ఆవశ్యకత ఉంది' అని వివరించారు. దానికి స్పందించిన ముఖ్యమంత్రి ప్రత్యేక హెలికాప్టర్లో ఆయా ప్రాంతాల్లో పర్యటించారు. 'ఎన్ని వేల కోట్ల రూపాయలు అవసరమైనా, మన ప్రభుత్వం పూర్తిచేయలోపు ఎస్ఎల్బీసీ, డిండి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. నిధుల సమస్య లేదు, పనులు వేగంగా చేపట్టండి' అని ఆదేశాలను ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి వడివడిగా ముందుకు తీసుకెళ్తున్నారని వివరించారు. "అనాటి ప్రభుత్వానికి, మన ప్రభుత్వానికి ఉన్న తేడా ఒక్కటే. ఆ ప్రభుత్వం అధికార అహంకారంతో ప్రజలను హింసించింది. కానీ, ఈరోజు మన ప్రభుత్వం మానవీయ కోణంతో ప్రజల అవసరాలను తీర్చే కార్యక్రమాలను చేపడుతోంది" అని వివరించారు. "ఈ ప్రాంత ప్రజలకు సాగు, తాగు నీరు అందించే ప్రాజెక్టులతో పాటు, పేద, మధ్యతరగతి మహిళల కోసం పెద్దఎత్తున వడ్డీలేని రుణాలను అందిస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా ఏటా రూ. 20 వేల కోట్లు పైగా, రాబోయే ఐదేళ్లలో రూ. లక్ష కోట్లు పైగా మహిళలకు వడ్డీలేని రుణాలు ఇప్పించే బాధ్యతను ఈ ఇందిరమ్మ ప్రభుత్వం తీసుకుందని" తెలిపారు. "సొంతింటి కల నెరవేర్చుకోలేక ఇబ్బంది పడుతున్న ప్రతి పేద, గూడులేని కుటుంబానికి ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నాం. రాష్ట్రంలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం కోసం దాదాపు రూ. 22,500 కోట్లు కేటాయించి పేదలకు ఇళ్లు కట్టించే కార్యక్రమాన్ని వేగంగా ముందుకు తీసుకెళ్తున్నాం. రాష్ట్రంలో మొత్తం కోటి 15 లక్షల కుటుంబాలు ఉంటే, అందులో కోటి 6 లక్షల రేషన్ కార్డుదారులకు ఒక్కొక్కరికి 6 కేజీల చొప్పున సన్న బియ్యం అందిస్తున్నాం. ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబం నాణ్యమైన బియ్యం తినాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాం. అలాగే, సుమారు 53 లక్షల పేద, మధ్యతరగతి కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.

## పల్స్‌పోలియో విజయవంతం

మొదటి తరువాయి

విజయవంతంగా సాగిందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పల్స్ పోలియో కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించామని కమిషనర్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా 99 శాతం కవరేజ్‌తో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలవగా, భద్రాద్రి కొత్తగూడెం 98.9 శాతం, మెదక్ 98.6 శాతం, ములుగు, వనపర్తి జిల్లాలు 98.2 శాతం, జయశంకర్ భూపాలపల్లి 98.1 శాతం కవరేజ్ సాధించాయి. హైదరాబాద్ జిల్లాలో 93.1 శాతం పూర్తయింది. ఆదివారం నాడు పోలియో చుక్కలు వేయించుకోని చిన్నారులను గుర్తించి సోమ, మంగళవారాల్లో ఇంటింటికీ వెళ్లి ఆరోగ్యశాఖ బృందాలు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సూచనల మేరకు ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామన్నారు. ఐదేండ్లలోపు ప్రతి చిన్నారికి కూడా తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లి దండ్రులకు కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

## బంగ్లాదేశ్‌కు తప్పకుండా తిరిగి వెళ్తా

మొదటి తరువాయి

కూడా షేక్ హసీనా స్పందించారు. ఆ తీర్పు రాజకీయ ప్రేరేపితం, అప్రజాస్వామికం, రాజ్యాంగ వ్యతిరేకం అని ఆమె అన్నారు. బంగ్లాదేశ్ న్యాయవ్యవస్థ రాజకీయ వేధింపులు, ప్రతీకార చర్యలకు కేంద్ర బిందువుగా మారిందని హసీనా ఆవేదన వ్యక్తం చేశారు. తన పార్టీ అయిన అవామీ లీగ్ నేతలపై ప్రతీకార చర్యలు తీసుకుంటూ, నాయకుల్ని లేకుండా చేస్తున్నారని విమర్శించారు. చావుకు తాను భయపడనన్నారు. 1975లోనే తన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల్ని కోల్పోయానన్నారు. ఆ తర్వాత తనపై కూడా గ్రెనేడ్ దాడి జరిగిందన్నారు. తనపై ఎన్నో కుట్రలు జరిగాయని, వాటన్నింటినీ దాటుకుని బంగ్లాదేశ్ ప్రజల కోసం నిలబడ్డానని చెప్పారు. ఐదుసార్లు దేశ ప్రజలు తనను ప్రధానిగా ఎన్నుకున్నారని గుర్తు చేశారు. తన జీవితం మొత్తాన్ని బంగ్లాదేశ్ కోసం, అవామీ లీగ్ కోసం ధారపోశానని చెప్పుకొచ్చారు. తనకు ఎదురయ్యే ఇబ్బందులు అన్నింటినీ దాటుకుని బంగ్లాదేశ్ వెళ్తానని షేక్ హసీనా స్పష్టం చేశారు. తన పార్టీ అవామీ లీగ్ ఒక బలమైన రాజకీయ శక్తి అని, త్వరలోనే తిరిగి పుంజుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్‌లో తిరుగుబాటు సందర్భంగా అప్పటి ప్రధాని షేక్ హసీనా దేశం విడిచి ఇండియా చేరుకున్నారు. రెండేళ్లకుపైగా ఆమె ఇక్కడే ఆశ్రయం పొందుతున్నారు. ఇదే సమయంలో హసీనాను అక్కడి పాలకులు, కోర్టులు దేశం నుంచి బహిష్కరించాయి. ఆమెకు మరణశిక్ష కూడా విధించాయి.

## జమ్మిగడ్డలో ఘనంగా
# పల్స్ పోలియో..

- చుక్కలు వేసిన టీటీడీపీ రాష్ట్ర మాజీ సెక్రటరీ నీరు కొండ సతీష్ బాబు....



**నాగారం, జూన్ 28:-(జర్నలిస్ట్ డైరీ)**
జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని డా ఏ ఎస్ రావు నగర్ డివిజన్ జమ్మిగడ్డ బిజేఆర్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గ టీటీడీపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఉప్పల్ ఆడ హక్ కమిటీ మెంబర్ నీరు కొండ సతీష్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా నీరు కొండ సతీష్ బాబు మాట్లాడుతూ దేశాన్ని పోలియో రహితంగా మార్చేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం తల్లిదండ్రుల బాధ్యత అని గుర్తుచేశారు. అవగాహన లోపంతో ఏ ఒక్క చైల్డ్ కూడా చుక్కలు వేసుకోకుండా ఉండిపోకూడదని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలని కోరారు. సెలవు దినమైనప్పటికీ చిన్నారుల ఆరోగ్యం కోసం నిరంతరం శ్రమిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు మరియు ఆరోగ్య కార్యకర్తల సేవలను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాడురి గగన్ కుమార్, పెద్దాపురం కుమారస్వామి, నరసింహ చారి, దయాకర్, రవి నాయక్, రవి, స్థానిక కాలనీ వాసులు, ఆశా వర్కర్స్ మరియు అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## మాటలు కాదు...
## చేతలతో చూపించారు....



**నాగారం, జూన్ 28:- (జర్నలిస్ట్ డైరీ)**
నాగారం--దమ్మాయిగూడ ప్రధాన రహదారిపై ప్రజలకు నిత్యం ప్రమాదకరంగా మారిన గుంతల సమస్యను గుర్తించి, ప్రజల భద్రత దృష్ట్యా తాత్కాలిక మరమ్మతులు చేపించి ఉపశమనం కల్పించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా జాయింట్ సెక్రటరీ గండ్ర కమలాకర్ పటేల్ కి, పీఆర్‌పీ నాయకులు కోడూరి ప్రవీణ్ కుమార్ లకు ఆ ప్రాంతం ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రజల సమస్యలను సోషల్ మీడియాలో చర్చించడం మాత్రమే కాదు, క్షేత్రస్థాయిలో స్పందించి చర్యలు తీసుకోవడం నిజమైన ప్రజా నాయకత్వానికి నిదర్శనం అన్నారు. ప్రజల కోసం పనిచేసే నాయకత్వానికి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగే నాయకులకు ప్రజల మద్దతు ఎప్పుడూ ఉంటుందని అన్నారు.

## నిడమానూరులో
## బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్..

సీఎం సభకు ముందు పోలీసుల చర్య



**నిడమానూరు, జూన్ 28(జర్నలిస్ట్ డైరీ):**
నల్గొండ జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన, బహిరంగ సభ నేపథ్యంలో నిడమానూరు మండలానికి చెందిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులను పోలీసులు ఆదివారం తెల్లవారుజామున ముందస్తుగా అరెస్ట్ చేశారు. అరెస్టు అయిన వారిలో బీఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు తాటి సత్యపాల్, మండల ప్రధాన కార్యదర్శి నల్లబోతు వెంకటేశ్వర్లు, మండల నాయకులు కేశబోయిన జానయ్య గౌడ్, లకుమాల మధు, మాజీ మండల యువజన అధ్యక్షుడు అన్నెబోయిన కొండల్, బీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షుడు, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు షేక్ సలీమ్ ఉన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా శాంతిభద్రతల దృష్ట్యా ముందస్తు చర్యల్లో భాగంగానే తమను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపినట్లు సమాచారం. ఈ చర్యపై బీఆర్ఎస్ నాయకులు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది.

## ఇండ్ల పట్టాలు ఇచ్చేవరకు
# ఇంచ్ కదిలేది లేదు

- బీఎస్పీ నేత దొడ్డి శ్రీనివాస్



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూన్ 28 (జర్నలిస్ట్ డైరీ) :**
రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం హిమాయత్‌నగర్ గ్రామంలో ఇంటి స్థలాల రద్దును నిరసిస్తూ గ్రామస్తులు చేపట్టిన నిరాహార దీక్షకు బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) నాయకులు సంఘీభావం ప్రకటించారు. గ్రామంలోని సర్వే నంబర్ 151లో 2007 సంవత్సరంలో 290 మంది పేద లబ్ధిదారులకు 60 గజాల చొప్పున ఇంటి స్థలాలు కేటాయించగా, ప్రస్తుతం ఆ భూమిని మార్కెట్ నిర్మాణానికి కేటాయిస్తూ స్థలాల కేటాయింపును రద్దు చేయడాన్ని గ్రామస్తులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ నేపథ్యంలో చేపట్టిన నిరాహార దీక్షలో బీఎస్పీ చేవెళ్ల పార్లమెంట్ ఇన్‌చార్జి సయ్యద్ అమీర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్ పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా దొడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన 290 మంది లబ్ధిదారులకు గతంలో ఇచ్చిన ఇంటి స్థలాలను రద్దు చేయడం రాజ్యాంగ విరుద్ధమని, ప్రజా వ్యతిరేక చర్య అని విమర్శించారు. పేదల ఓట్లతో అధికారంలోకి వచ్చి, అనంతరం వారికి ఇచ్చిన హామీలను విస్మరించడం ప్రజలను మోసం చేయడమేనన్నారు.
"ఏ జమీన్ సర్కారీ హై, ఓ జమీన్ హమారీ హై" అనే బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షిరామ్ సిద్ధాంతాన్ని గుర్తుచేస్తూ, ప్రభుత్వ భూములు ప్రజల సంక్షేమానికే వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. మార్కెట్ కోసం కేటాయించిన భూమి నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకుని, లబ్ధిదారులందరికీ ఇంటి స్థలాల పట్టాలు అందజేయాలని డిమాండ్ చేశారు.
ఇళ్ల స్థలాల పట్టాలు అందించే వరకు ఉద్యమం కొనసాగుతుందని, బాధిత కుటుంబాలకు బీఎస్పీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు బుర్ర అనంతరాములు, నాయకులు ఎం. రవీందర్, సీపీఐ చేవెళ్ల ఇన్‌చార్జి కె. రామస్వామి, ఏఐటీయూసీ నాయకులు మల్లేష్, సురేష్, ప్రభాకర్, పాండు, అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు కట్టమీద శ్రీను, శాంతి యోజన సంఘం అధ్యక్షుడు కుమ్మరి విట్టల్, మైనార్టీ యూత్ అధ్యక్షుడు మొహమ్మద్ ఖరీఫ్, సేవాలాల్ యూత్ అధ్యక్షుడు గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

## రాంపల్లి పరిధిలోని ఏడు కాలనీల
# అసోసియేషన్స్ సమావేశం...

**నాగారం, జూన్ 28:-(జర్నలిస్ట్ డైరీ)**
రాంపల్లి పరిధిలోని కాకతీయ డైమండ్ కౌంటీలో ఆదివారం నిర్వహించిన 7 కాలనీల సంక్షేమ సంఘాల సమావేశంలో కాంగ్రెస్ నాయకుడు కౌకుట్ల జీవన్ రెడ్డి కాలనీ ప్రతినిధులతో సమావేశమై ప్రజా సమస్యలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు డ్రైనేజీ, రోడ్లు, తాగునీటి సరఫరా, విద్యుత్ హెచ్చుతగ్గులు, ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్య పెంపు, వీధి దీపాల ఏర్పాటు వంటి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన జీవన్ రెడ్డి డైమండ్ కౌంటీ ప్రధాన రహదారికి 35 వీధి దీపాలను విరాళంగా అందజేస్తామని ప్రకటించారు. అలాగే మిగిలిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగారం - రాంపల్లి ఆల్ ఆల్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసల్ కాలనీల అసోసియేషన్ అధ్యక్షుడు
మాజేటి వేణుగోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ సి. హెచ్. సాయినాథ్ గౌడ్, ఉపాధ్యక్షుడు
సి. హెచ్. దేవి వర ప్రసాద్ రావు, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రాజు, కోశాధికారి



టి. రామ్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ భాస్కర్ రెడ్డి, కమిటీ సభ్యులు:
రామకృష్ణ, శ్రీనివాస్, హనుమంతరావు, రాఘవరావు, వంశీ, ప్రభు వర్ధన్. ఈ సమావేశంలో కాకతీయ డైమండ్ కౌంటీ, తారక ఎన్‌క్లేవ్, అయ్యప్ప నగర్, శివ సాయి ఎన్‌క్లేవ్, శ్రీ సాయి కాలనీ, సిలికాన్ కాలనీ తదితర కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొని తమ ప్రాంతాల ప్రజా సమస్యలను వివరించారు.

## ముఖ్యమంత్రి పర్యటన వేళ
## గుర్రంపోడులో ముందస్తు అరెస్టులు

- ప్రభుత్వానిది ప్రతిపక్షాల గొంతు నొక్కే చర్య: నాగులవంచ తిరుపతిరావు



**గుర్రంపోడు, జూన్ 28 (జర్నలిస్ట్ డైరీ)**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్లగొండ జిల్లా పర్యటన నేపథ్యంలో గుర్రంపోడు మండలంలో పోలీసులు ముందస్తు అరెస్టులు చేపట్టారు. ఎలాంటి నిరసనలు లేదా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యల్లో భాగంగా ఆదివారం తెల్లవారుజామున బీఆర్ఎస్, సీపీఎం, సీఐటీయూ పార్టీలకు చెందిన పలువురు నాయకులను అదుపులోకి తీసుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో వనమాల కామేశ్వర్, కామల్ల రాములు, కుందారపు యాదగిరి, మేడి వెంకన్న, సర్వయ్య తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు నాగులవంచ తిరుపతిరావు ప్రభుత్వ తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును హరించడం సమంజసం కాదని అన్నారు. ముందస్తు అరెస్టుల ద్వారా ప్రతిపక్షాల గొంతు నొక్కాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. అరెస్టులతో తమను భయపెట్టలేరని, ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. శాంతియుత నిరసనకు అవకాశం ఇవ్వకుండా ప్రభుత్వం వ్యవహరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన ఆరోపించారు.

## ప్రియా, నికిత జన్మదినం సందర్భంగా
## పేద పిల్లలకు అల్పాహార సేవ

- కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో నిరంతర అన్నదాన సేవ




**ఎల్.బి.నగర్, జూన్ 28 (జర్నలిస్ట్ డైరీ)**
కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరంతర అన్నదాన సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం పేద పిల్లల హాస్టల్‌లో ఉదయం అల్పాహారాన్ని పంపిణీ చేశారు. సమితి ఎగ్జిక్యూటివ్ సభ్యులు సంజయ్ ధనావత్ కుమార్తెలు ప్రియా, నికిత జన్మ దినాన్ని పురస్కరించుకుని ఈ సేవా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కృష్ణ గోపాల్ సేవ సమితి అధ్యక్షులు డా. కపిల్ కుమార్ అగర్వాల్‌తో పాటు సమితి సభ్యులు పాల్గొని చిన్నారులకు అల్పాహారం అందజేసి జన్మదిన వేడుకలను సేవా దృక్పథంతో నిర్వహించారు. ప్రియా, నికితలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సమితి సభ్యులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కృష్ణ గోపాల్ సేవా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ, పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు, వర్ధంతులు లేదా ఇతర శుభ సందర్భాల్లో పేదలకు ఒక పూట భోజనం లేదా అల్పాహారం అందించి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ప్రజలను కోరారు.

# పార్టీ ఫిరాయింపులు ప్రజాస్వామ్యానికి నిశ్శబ్ద ముప్పు



భారత ప్రజాస్వామ్య చరిత్రలో పార్టీ ఫిరాయింపులు కొత్త విషయం కాదు. అయితే గతంలో వ్యక్తిగత రాజకీయ అవకాశవాదంగా కనిపించిన ఈ ధోరణి, నేడు అధికారాన్ని కేంద్రీకరించే రాజకీయ వ్యూహంగా మారడం ఆందోళనకర పరిణామం. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించడం ప్రజాస్వామ్యానికి మూలసూత్రం. కానీ ఎన్నికల తర్వాత ప్రజాప్రతినిధులు పార్టీలు మారడం, ప్రభుత్వాలు కూల్చడం, ప్రత్యర్థి పార్టీలను బలహీనపరచడం వంటి పరిణామాలు ఆ సూత్రాన్నే ప్రశ్నార్థకం చేస్తున్నాయి.
భారతదేశంలో పార్టీ ఫిరాయింపుల రాజకీయాలకు 1967 ఎన్నికల తర్వాత పెద్ద ఎత్తున ఊతం లభించింది. అప్పట్లో హర్యానాలో ఎమ్మెల్యే గయాలాల్ ఒకే రోజులో పలుమార్లు పార్టీ మారడంతో “ఆయా రామ్, గయా రామ్” అనే పదం రాజకీయ నిఘంటువులోకి ప్రవేశించింది. 1967–71 మధ్య దేశవ్యాప్తంగా వేలాది మంది ఎమ్మెల్యేలు పార్టీలు మార్చినట్లు అధ్యయనాలు పేర్కొన్నాయి. అనేక రాష్ట్ర ప్రభుత్వాలు కూలిపోయాయి. రాజకీయ నైతికత కంటే అధికారమే ప్రధానమనే భావన అప్పుడే బలపడింది.
ఈ పరిస్థితిని నియంత్రించేందుకు 1985లో రాజీవ్ గాంధీ ప్రభుత్వం రాజ్యాంగంలోని పదవ షెడ్యూల్ ద్వారా ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని తీసుకొచ్చింది. తరువాత 2003లో 91వ రాజ్యాంగ సవరణ ద్వారా మరింత కఠినతరం చేశారు. అయినప్పటికీ చట్టంలోని లొసుగులు రాజకీయ నాయకులకు మార్గాలు చూపించాయి.
వ్యక్తిగతంగా పార్టీ మారితే అనర్హత వస్తుంది. కానీ ఒక పెద్ద సమూహాన్ని విడదీసి విలీనం పేరుతో పార్టీ మారితే శిక్ష తప్పించుకునే అవకాశాలు మిగిలిపోయాయి.గత రెండు దశాబ్దాల్లో కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, అరుణాచల్ ప్రదేశ్, గోవా, మణిపూర్, ఉత్తరాఖండ్, త్రిపుర తదితర రాష్ట్రాల్లో ప్రభుత్వాల స్థిరత్వంపై ఫిరాయింపులు తీవ్ర ప్రభావం చూపాయి. వివిధ కాలాల్లో కాంగ్రెస్, బీజేపీ, ప్రాంతీయ పార్టీలు అన్నీ ఈ రాజకీయాలను ఉపయోగించుకున్నాయని విమర్శలు ఉన్నాయి. అందువల్ల సమస్యను ఒక్క పార్టీతో పరిమితం చేయలేం. అధికారంలో ఉన్నవారు ఏ పార్టీ అయినా తమ సంఖ్యా బలం పెంచుకోవడానికి ఫిరాయింపులను ఉపయోగించుకున్న ఉదాహరణలు కనిపిస్తాయి.
నేటి పరిస్థితిలో ఫిరాయింపుల వెనుక మూడు ప్రధాన కారణాలు కనిపిస్తున్నాయి. మొదటిది అధికారం. రెండవది డబ్బు. మూడవది రక్షణ. మంత్రిపదవులు, ఎన్నికల టికెట్లు, ఆర్థిక ప్రయోజనాలు, రాజకీయ భవిష్యత్తుపై హామీలు అనేక సందర్భాల్లో ప్రలోభాలుగా మారుతున్నాయి. మరోవైపు అవినీతి కేసులు, దర్యాప్తు సంస్థల చర్యలు, పాత ఆరోపణలు కూడా రాజకీయ ఒత్తిడి సాధనాలుగా ఉపయోగించబడుతున్నాయనే ఆరోపణలు తరచుగా వినిపిస్తున్నాయి. ఆరోపణలు నిజమా కాదా అన్నది వేరే విషయం. కానీ ప్రజల్లో అలాంటి అభిప్రాయం ఏర్పడటం కూడా ప్రజాస్వామ్య సంస్థల విశ్వసనీయతకు మంచిది కాదు.ఇక్కడ అత్యంత ఆందోళనకర అంశం ప్రజాప్రతినిధుల నైతిక పతనం. ఒక పార్టీ సిద్ధాంతం, విధానాలు, ఎన్నికల హామీల ఆధారంగా ఓట్లు పొంది గెలిచిన వ్యక్తి, ఎన్నికల తర్వాత ఆ పార్టీని వదిలి మరో పార్టీలో చేరితే అది కేవలం వ్యక్తిగత నిర్ణయం కాదు. తనకు ఓటు వేసిన ప్రజల రాజకీయ అభీష్టాన్ని కూడా తిరస్కరించినట్టే. ప్రజా ప్రతినిధి పదవి వ్యక్తిగత ఆస్తి కాదు. అది ప్రజలు తాత్కాలికంగా అప్పగించిన బాధ్యత.
ఈ విషయంలో శాసనసభ స్పీకర్లు, లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ చైర్మన్‌ల పాత్ర కూడా ప్రశ్నార్థకంగా మారింది. ఫిరాయింపులపై వచ్చిన పిటిషన్లను నెలల తరబడి, కొన్నిసార్లు సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉంచడం వల్ల చట్టం ఉద్దేశమే దెబ్బతింటోంది. సభ్యుడు పూర్తి పదవీకాలం అనుభవించిన తర్వాత అనర్హత నిర్ణయం వచ్చినా దాని ప్రయోజనం ఏముంటుంది? సుప్రీంకోర్టు అనేక సందర్భాల్లో జోక్యం చేసుకున్నప్పటికీ, వేగవంతమైన పరిష్కారం ఇంకా కనిపించడం లేదు.ప్రజల పాత్ర కూడా పరిశీలనకు అర్హమైనది. ఒకప్పుడు పార్టీ మారిన నాయకులను ప్రజలు రాజకీయ ద్రోహులుగా చూశారు. ఇప్పుడు చాలామంది ఓటర్లు కూడా దీనిని సాధారణ రాజకీయ ప్రక్రియగా స్వీకరిస్తున్నట్లు కనిపిస్తోంది. ఇదే ప్రజాస్వామ్యానికి పెద్ద ప్రమాదం. ఎందుకంటే ప్రజల నిర్లక్ష్యం రాజకీయ అనైతికతకు అనుమతి పత్రంగా మారుతుంది.ఈ పరిస్థితిని మార్చాలంటే కొన్ని కఠినమైన సంస్కరణలు అవసరం.
మొదటిగా, పార్టీ మారిన ఎంపీ లేదా ఎమ్మెల్యే పదవి తక్షణమే రద్దు కావాలి. ఆరు నెలల్లోపు తిరిగి ఉపఎన్నిక తప్పనిసరి చేయాలి. రెండవది, ఫిరాయింపుల కేసులపై స్పీకర్ నిర్ణయం గరిష్ఠంగా 30 లేదా 60 రోజుల్లో తీసుకోవాలని రాజ్యాంగబద్ధమైన గడువు విధించాలి.
మూడవది, నిర్ణయాధికారాన్ని స్పీకర్ వద్ద కాకుండా స్వతంత్ర ఎన్నికల ట్రైబ్యునల్ లేదా ఎన్నికల కమిషన్‌కు అప్పగించే అంశాన్ని పరిశీలించాలి. నాలుగవది, పార్టీ మారిన వ్యక్తి అదే శాసనసభ కాలంలో మంత్రి పదవి లేదా రాజకీయ నియామకాలు పొందకుండా నిషేధించాలి.
న్యాయస్థానాలు కూడా ఫిరాయింపుల కేసులను అత్యవసర ప్రజాస్వామ్య అంశాలుగా పరిగణించి వేగంగా విచారణ పూర్తి చేయాలి. ఎన్నికల కమిషన్ రాజకీయ పార్టీల ఆర్థిక లావాదేవీలపై మరింత పారదర్శకతను తీసుకురావాలి.
రాజకీయ పార్టీలు తమ అభ్యర్థుల ఎంపికలో నైతిక ప్రమాణాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. అధికార పార్టీలు ప్రత్యర్థి ప్రజాప్రతినిధులను ఆకర్షించడం కంటే ప్రజలను ఆకర్షించే రాజకీయాలను అవలంబించాలి. ప్రతిపక్షాలు కూడా తమ అంతర్గత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసి నాయకుల అసంతృప్తికి అవకాశమివ్వకూడదు.
ప్రజలకు కూడా బాధ్యత ఉంది. పార్టీ మారిన నాయకులను తిరిగి ఎన్నికల్లో ప్రశ్నించాలి. “ఎందుకు మారారు?”, “ప్రజల అనుమతి తీసుకున్నారా?”, “సిద్ధాంతం మారిందా లేక స్వార్థం పెరిగిందా?” అనే ప్రశ్నలు అడగాలి.
ప్రజాస్వామ్యం కేవలం ఓటు వేయడం మాత్రమే కాదు; ఎన్నికైన వారిని నిరంతరం జవాబుదారులుగా ఉంచడం కూడా.లేకపోతే భవిష్యత్తులో ఎన్నికలు కేవలం మొదటి దశ మాత్రమే అవుతాయి. అసలు అధికార మార్పిడి ఎన్నికల తర్వాత జరిగే రాజకీయ బేరసారాల్లో నిర్ణయమవుతుంది. అప్పుడు ప్రజల ఓటు విలువ తగ్గిపోతుంది. చట్టం బలహీనపడుతుంది. నైతికత కనుమరుగవుతుంది. చివరకు “ప్రజా తీర్పు” స్థానంలో “బలం ఉన్నవాడిదే రాజ్యం” అనే ప్రమాదకర రాజకీయ సంస్కృతి స్థిరపడే అవకాశం ఉంది. భారత ప్రజాస్వామ్యం ఆ దిశగా వెళ్లకుండా అడ్డుకోవడం నేడు రాజకీయ పార్టీలకే కాదు, న్యాయవ్యవస్థకు, రాజ్యాంగ సంస్థలకు, ముఖ్యంగా ప్రజలకు ఉన్న చారిత్రక బాధ్యత.

**డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్.**
ramkishore.1504@gmail.com

## పోలియో రహిత సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలి

**– పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన 8వ వార్డు కౌన్సిలర్ బి.ఎస్. సుధీర్**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూన్ 28 (జర్నలిస్ట్ డైరీ) :** పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని 8వ వార్డు కౌన్సిలర్ బి.ఎస్. సుధీర్ పిలుపునిచ్చారు. ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించి తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ప్రతి చిన్నారి ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పద్మ, కవిత, అరుంధతి, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి

**– మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూన్ 28 (జర్నలిస్ట్ డైరీ) :** పోలియో రహిత సమాజ నిర్మాణమే ప్రతి ఒక్కరి లక్ష్యంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, వారి ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు బాటలు వేయాలని పిలుపునిచ్చారు. పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించి, ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు మిస్ కాకూడదు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా ఆరోగ్యవంతమైన, పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం అని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పిలుపునిచ్చారు.

## జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంను ప్రారంభించిన షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూన్ 28 (జర్నలిస్ట్ డైరీ) :** జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని డాక్టర్ శ్రీమతి స్రవంతి గారు షాద్నగర్ బస్ స్టాప్ లో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో షాద్నగర్ శాసనసభ్యులు శ్రీ వీర్లపల్లి శంకర్ గారు చేతుల మీదుగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించబడింది. ఈ కార్యక్రమంలో 0 నుండి 5 సంవత్సరంలోని పిల్లలందరికీ పోలియో చుక్కలు మున్సిపల్ చైర్మన్ అగునూరి బసవేశ్వర్ గారు, షాద్నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్ , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు నలమోని శ్రీధర్, కౌన్సిలర్లు పెంటయ్య, మురళీమోహన్ , ఎస్పీ శివ, సంతోష్ బాయ్, ప్రవీణ్ , రాజు నాయక్ , బచ్చల నరేష్ మొదలగు కౌన్సిలర్లతో మరియు తిరుపతి రెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకట్రామిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ మొదలగు వారితో పోలియో చుక్కలు ఎమ్మెల్యే శ్రీ వీర్లపల్లి శంకర్ గారు వేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ పుట్టినప్పటి నుండి ఐదు సంవత్సరంలోని పిల్లలందరూ కూడా పల్స్ పోలియో చుక్కలు తప్పకుండా వేయించాలి అని, రెండు పోలియో చుక్కలు నిండు జీవితాన్ని అంగవైకల్యం లేకుండా కాపాడుతాయని తెలియజేశారు. అందువలన ప్రతి ఒక్కరూ 0 నుండి 5 సంవత్సరం పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని కోరారు. మా వైద్య సిబ్బంది ఈరోజు పిల్లలందరికీ బూతులలో పోలియో చుక్కలు వేసి, రేపు, ఎల్లుండి అనగా సోమవారం మరియు మంగళవారము హౌస్ టు హౌస్ తిరిగి పర్యవేక్షణ చేసి, మిస్సయిన వారికి పోలే చుక్కలు వేస్తారని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. తదుపరి షాద్నగర్ శాసనసభ్యులు శ్రీ వీర్లపల్లి శంకర్ గారు మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ బృందము పకడ్బందీగా ఏర్పాటు చేసిన ఈ పోలియో కార్యక్రమంలో మన షాద్నగర్ డివిజన్లో 35, 267 మంది పిల్లలకు చుక్కలు వేయనున్నారు అని, ఈ పోలియో చుక్కలు వేయడానికి డివిజన్లో 290 బూతులను ఏర్పాటు చేశారని, ఈ బూతులను పరిశీలించడానికి 30 రూట్లు ఏర్పాటు చేసి, రూటు సూపర్వైజర్ లను అరేంజ్ చేశారని, అన్ని బూతులలో 1160 మంది సిబ్బంది (ఏఎన్ఎంలు అంగన్వాడీ టీచర్లు ఆశాలు మరియు వాలంటీర్లు ) పనిచేస్తున్నారు అని, ఇవి కాక షాద్నగర్ రైల్వేస్టేషన్లో మరియు షాద్నగర్ బస్ స్టాప్ లో మొత్తం 11 ట్రాన్సిట్ పాయింట్లు ఏర్పాటు చేశారని, మరియు షాద్నగర్ డివిజన్లో 6 మొబైల్ టీమ్లు ఏర్పాటుచేసి, ఈ మొబైల్ టీమ్లతో కంపెనీలలో, కన్స్ట్రక్షన్స్ సైట్ లలో, ఇటుక బట్టీలలో, గుడిసెలలో మరియు ఫ్యాక్టరీలలో పనిచేస్తున్న వారి పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్నారని షాద్నగర్ శాసనసభ్యులు శ్రీ వీర్లపల్లి శంకర్ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి హెల్త్ ఎడ్యుకేటర్ జె .శ్రీనివాసులు , మున్సిపల్ చైర్మన్ అంగునూరు బసవేశ్వర్, మునిసిపల్ వైస్ చైర్మన్ నందమోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు శ్రీధర్, కౌన్సిలర్లు పెంటయ్య , మురళీమోహన్, సంతోష్ బాయ్, ప్రవీణ్, రాజు నాయక్ ,బచ్చల నరేష్, ఎస్ పి శివ , మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఖదీర్ , సుజీవన్ , తిరుపతి రెడ్డి, మహమ్మద్ ఇబ్రహీం, ముబారక్ అలీఖాన్, మాజీ జడ్పిటిసి వెంకటరామిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ , ఉప్పరిగడ్డ సర్పంచ్ చందు నాయక్, నాగమణి, తంగేడుపల్లి శంకర్ , మంగ అశోక్, జయప్రకాష్, రవితేజ , నీరటి వాసు , శశిధన్ , ఏఎన్ఎంలు మరియు ఆశాలు మొదలగువారు పాల్గొన్నారు.

## 18వ వార్డులో విద్యుదీకరణ పనుల పరిశీలన

**రంగారెడ్డి జిల్లా బ్యూరో. జూన్ 28 (జర్నలిస్ట్ డైరీ) :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు భాగ్యనగర్ కాలనీలో కొనసాగుతున్న నూతన కరెంటు స్తంభాల ఏర్పాటు, విద్యుదీకరణ పనులను మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీలో చేపడుతున్న విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించి, పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యుత్ సదుపాయాల మెరుగుదలతో కాలనీ ప్రజలకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో 18వ వార్డు కౌన్సిలర్ సంతోషి బాయి చందులాల్, కత్తి చంద్రశేఖర్ అప్ప, చౌలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, మేకల వెంకటేష్, తంగడపల్లి వెంకటేష్, ప్రవీణ్ కుమార్, యాదయ్య, ప్రకాష్, ఆనంద్ రమేష్, వేణుగోపాల్ చారి, బలరాం చారి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు..



# హైడ్రా హడావిడి: చట్ట పరిరక్షణా? లేక రాజకీయ ప్రదర్శనా?

తెలంగాణలో ఇటీవల అత్యంత చర్చనీయాంశంగా మారిన అంశాల్లో హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఎస్సెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) చర్యలు ఒకటి. చెరువులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ భూములపై జరిగిన ఆక్రమణలను తొలగించడం పేరుతో చేపట్టిన కూల్చివేతలు ఒకవైపు ప్రజల మద్దతును పొందుతుండగా, మరోవైపు తీవ్రమైన వివాదాలకు దారి తీస్తున్నాయి. న్యాయస్థానాల హెచ్చరికలు, విపక్షాల విమర్శలు, ముఖ్యంగా వామపక్ష పార్టీల అభ్యంతరాలు, ప్రభుత్వం ఇచ్చే సమర్థనలు -- ఇవన్నీ కలిపి ఈ అంశాన్ని కేవలం పరిపాలనా చర్యల పరిధిలో కాకుండా రాజకీయ, సామాజిక, న్యాయపరమైన చర్చల కేంద్రంగా నిలిపాయి. హైదరాబాద్ నగరం వేగంగా విస్తరించిన నేపథ్యంలో గత మూడు దశాబ్దాలుగా చెరువులు, కుంటలు, నాలాల ఆక్రమణ ఒక తీవ్రమైన సమస్యగా మారింది. ఒకప్పుడు వందల సంఖ్యలో ఉన్న చెరువులు నేడు కనుమరుగైపోవడం, వర్షాకాలంలో నగరం నీట మునగడం, వరదలు రావడం వంటి సమస్యలు పర్యావరణ నిపుణులను ఆందోళనకు గురిచేశాయి. ఈ నేపథ్యంలో అక్రమ నిర్మాణాలను తొలగించడానికి ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేయడం సహజంగానే ప్రజల్లో కొంత ఆశను కలిగించింది. చట్టవిరుద్ధ నిర్మాణాలు ఎంత పెద్దవారివి అయినా కూల్చివేస్తామనే సందేశం కూడా ప్రజలకు ఆకర్షణీయంగా కనిపించింది. అయితే సమస్య ఇక్కడితో ముగియలేదు. హైడ్రా చర్యల అమలు విధానం ప్రారంభం నుంచే అనేక ప్రశ్నలకు తావిచ్చింది. కొన్నిచోట్ల ముందస్తు నోటీసులు లేకుండా కూల్చివేతలు జరిపారని ఆరోపణలువచ్చాయి. దశాబ్దాలుగా నివసిస్తున్న కుటుంబాల ఇళ్లు ఒక్కసారిగా నేలమట్టం కావడం, ప్రత్యామ్నాయ పునరావాసంపై స్పష్టత లేకపోవడం, పేదలపై కఠినంగా వ్యవహరిస్తూ పెద్ద రియల్ ఎస్టేట్ సంస్థల విషయంలో అదే స్థాయి కఠినత్వం కనిపించడం లేదనే విమర్శలు వినిపించాయి.

ఈ నేపథ్యంలో తెలంగాణ హైకోర్టు కూడా కొన్ని సందర్భాల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. చట్టబద్ధ ప్రక్రియలను అనుసరించకుండా కూల్చివేతలు చేపట్టరాదని, సహజ న్యాయ సూత్రాలను పాటించాలని న్యాయస్థానం సూచించింది. నోటీసులు ఇవ్వకుండా, బాధితులకు తమ వాదనలు వినిపించే అవకాశం కల్పించకుండా చర్యలు తీసుకోవడం రాజ్యాంగబద్ధ హక్కులకు విరుద్ధమని పలుమార్లు న్యాయవాదులు వాదించారు. కొన్ని కేసుల్లో కోర్టులు తాత్కాలిక నిలుపుదల ఉత్తర్వులు కూడా జారీ చేశాయి. దీనివల్ల హైడ్రా చర్యలు కేవలం పరిపాలనా అంశం కాకుండా న్యాయపరమైన పరిశీలనకు కూడా లోనయ్యాయి. విపక్ష పార్టీలు ఈ పరిస్థితిని ప్రభుత్వంపై దాడికి అవకాశంగా ఉపయోగించుకున్నాయి. బీజేపీ, బీఆర్ఎస్ వంటి పార్టీలు ప్రభుత్వ చర్యల్లో ఎంపిక చేసుకున్న లక్ష్యాలు ఉన్నాయని ఆరోపించాయి. కొంతమంది నేతలు హైడ్రా పేరుతో ప్రజల్లో భయ వాతావరణం సృష్టిస్తున్నారని విమర్శించారు. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించడానికి ఈ కూల్చివేతలను ప్రచార సాధనంగా ఉపయోగిస్తోందని ఆరోపించారు. అయితే ఈ విమర్శల్లో అత్యంత భిన్నమైన స్వరం వామపక్షాలది. సీపీఐ, సీపీఎం వంటి పార్టీలు ఆక్రమణలను తొలగించడాన్ని సూత్రప్రాయంగా సమర్థించినప్పటికీ, అమలు విధానాన్ని తీవ్రంగా



ప్రశ్నించాయి. వారి ప్రధాన వాదన ఏమిటంటే -- చట్టం అందరికీ సమానంగా వర్తించాలి. చెరువులను మింగేసిన పెద్ద రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు, ప్రభావశీలుల ఫార్మ్ హౌస్‌లు, విలాసవంతమైన నిర్మాణాలపై అదే కఠినత్వం చూపకుండా, సాధారణ ప్రజల ఇళ్లపై బుల్డోజర్లు నడపడం సామాజిక న్యాయానికి విరుద్ధమని వారు పేర్కొన్నారు. వామపక్షాల మరో ముఖ్యమైన విమర్శ పునరావాసానికి సంబంధించినది. ప్రభుత్వ విధానం ప్రకారం ఆక్రమణలు తొలగించవచ్చు. కానీ ఆ స్థలాల్లో దశాబ్దాలుగా నివసిస్తున్న పేద కుటుంబాలకు ప్రత్యామ్నాయ నివాసం కల్పించకుండా ఇళ్లను కూల్చివేయడం మానవీయ దృక్పథం కాదని వారు వాదిస్తున్నారు. నగర అభివృద్ధి పేరుతో పేదలను నగర శివార్లకు తరలించడం, వారి జీవనోపాధిపై ప్రభావం చూపుతుందని కూడా వారు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం మాత్రం తన చర్యలను సమర్థించుకుంటోంది. నగరాన్ని వరదల నుంచి రక్షించాలంటే నాలాలు, చెరువులను కాపాడటం తప్పనిసరి అని చెబుతోంది. గతంలో రాజకీయ ఒత్తిళ్ల కారణంగా ఎవరూ తాకలేని ఆక్రమణలను ఇప్పుడు ధైర్యంగా తొలగిస్తున్నామని పేర్కొంటోంది. ప్రజా ప్రయోజనం కోసం తీసుకుంటున్న చర్యలను రాజకీయ కోణంలో చూడకూడదని కూడా ప్రభుత్వం వాదిస్తోంది. అక్రమ నిర్మాణాల విషయంలో చిన్నవారు, పెద్దవారు అనే తేడా లేదని, ఇప్పటికే పలువురు ప్రభావశీలుల నిర్మాణాలపై కూడా చర్యలు తీసుకున్నామని అధికారులు చెబుతున్నారు. అయితే ప్రజాస్వామ్యంలో ఉద్దేశం మాత్రమే కాదు, అమలు విధానం కూడా అంతే ముఖ్యమైనది. పర్యావరణ పరిరక్షణ పేరుతో రాజ్యాంగ హక్కులను పక్కనపెట్టలేం. అలాగే వ్యక్తిగత హక్కుల పేరుతో చెరువులు, నాలాల ఆక్రమణలను కూడా సమర్థించలేం. ఈ రెండింటి మధ్య సమతుల్యతే అసలు సవాలు. చట్టబద్ధ ప్రక్రియలు, పారదర్శకత, సమానత్వం, పునరావాసం వంటి అంశాలు లేకపోతే ఎంత మంచి లక్ష్యంతో చేపట్టిన చర్య అయినా వివాదాస్పదమవుతుంది. హైడ్రా చర్యల వల్ల తెలంగాణ సమాజం ముందు ఒక పెద్ద ప్రశ్న నిలిచింది. నగరాన్ని కాపాడటానికి ఆక్రమణలు తొలగించాలా? అవును. కానీ ఆ ప్రక్రియలో న్యాయం, మానవత్వం, రాజ్యాంగబద్ధ హక్కులు కూడా కాపాడాలా? ఖచ్చితంగా కాపాడాలి. ప్రభుత్వం చట్టాన్ని అమలు చేయడంలో కఠినంగా ఉండాలి. అదే సమయంలో చట్టబద్ధత, పారదర్శకత, సమానత్వం విషయంలో మరింత జాగ్రత్తగా వ్యవహరించాలి. లేకపోతే హైడ్రా నగర రక్షణ సంస్థగా కాకుండా రాజకీయ వివాదాల ప్రతీకగా మిగిలిపోయే ప్రమాదం ఉంది. తెలంగాణకు అవసరమైనది బుల్డోజర్ రాజకీయాలు కాదు; న్యాయం, పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యతలను సమన్వయం చేసే ప్రజాస్వామ్య పరిపాలన.

**డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్.**
ramkishore.1504@gmail.com

# నిండు జీవితానికి రెండు చుక్కలు

**పోలియో రహిత భారతదేశమే మన లక్ష్యం**
**- పియేసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూన్ 28 (జర్నలిస్ట్ డైరీ) :** పల్స్ పోలియో కార్యక్రమం లో భాగంగా వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వేంకటేశ్వర నగర్ కాలనీ బస్తీ దవాఖాన లో జరిగిన పోలియో కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పాల్గొని వైద్య సిబ్బంది తో కలిస్ 0-5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన పియేసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ... నిండు జీవితానికి రెండు చుక్కలు చాలు అని. అప్పుడే పుట్టిన పిల్లల నుంచి ఐదేళ్ల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. పోలియో రహిత భారతదేశమే మన అందరి లక్ష్యమని, దీనిని సాధించాలంటే ప్రతి బిడ్డకూ క్రమం తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని, ప్రభుత్వం అందిస్తున్న అన్ని టీకాలను తప్పనిసరిగా వేయించాలని, పిలుపునిచ్చారు. తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ, మీ పిల్లల ఆరోగ్యం కోసం దగ్గరలోని పోలియో కేంద్రానికి వెళ్లి చుక్కల మందు వేయించాలని, ప్రతి ఒక్కరు సద్వినియోగం



చేసుకోవాలని, ఇది పూర్తిగా ఉచితం, సురక్షితమని సూచించారు. దేశాన్ని పోలియో రహితంగా నిలబెట్టడంలో ప్రతి తల్లిదండ్రి బాధ్యతగా తమ ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ,సామాజిక బాధ్యతగా తీసుకోవాలని, ప్రభుత్వం చేపడుతున్న ప్రజారోగ్య కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియచేశారు. పల్స్ పోలియో చుక్కలు అనేవి భారతదేశంలో పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి భారత ప్రభుత్వం చేపట్టిన ఒక భారీ రోగనిరోధక కార్యక్రమం అని, అప్పుడే పుట్టిన శిశువుల నుండి 5 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయడం దీని ముఖ్య ఉద్దేశ్యం. ఈ చుక్కలు అత్యంత సురక్షితమైనవి మరియు ఉచితంగా వేయబడతాయి. దీనివల్ల పిల్లలకు జీవితకాలం పోలియో పక్షవాతం రాకుండా రక్షణ లభిస్తుంది. అని పల్స్ పోలియో రోజున రేపు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, బస్టాండ్ లు మరియు ఇతర ప్రత్యేక కేంద్రాలలో చుక్కల మందు వేస్తారు అని తెలియచేశారు. బూత్‌లకు రాని పిల్లల కోసం, ఆరోగ్య కార్యకర్తలు తరువాతి 2 నుండి 3 రోజుల పాటు ఇంటింటికీ తిరిగి చుక్కలు వేస్తారు అని,పూర్తి స్థాయిలో పోలియో చుక్కలు వేసి పోలియో రహిత దేశంగా , పోలియో రహిత రాష్ట్రంగా, పోలియో రహిత శేరిలింగంపల్లి నియోజకవర్గంగా తీర్చిదిద్దడం లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, స్వచ్ఛందంగా ప్రతిఒక్కరు సామాజిక బాధ్యత తో పల్స్ పోలియో చుక్కలు వేయించేల చూడాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు

# కొత్తపల్లిలో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం



**యాచారం**
**( జూన్ 29)జర్నలిస్ట్ డైరీ.** కొత్తపల్లి గ్రామంలో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం నాడు గ్రామ సర్పంచ్ చిక్కుడు వెన్నెల శేఖర్ ప్రారంభించి ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కాలే అనిత--రమేష్, వార్డు సభ్యులు వంగ సంజీవరెడ్డి, పోలే శివ, కంబాలపల్లి కుమార్, చిక్కుడు పావని, మహేశ్వరం వినోద, కొండ్రెడ్డి రాజు పాల్గొన్నారు. అలాగే ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వైద్య సిబ్బంది ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో నిర్మూలన లక్ష్య సాధనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని అవగాహన కల్పించారు.

# నాంపల్లి క్యాంపస్ భవిష్యత్తుపై విద్యార్థుల్లో ఆందోళన..




**నాంపల్లి (జూన్ 29) జర్నలిస్ట్ డైరీ.** సురవరం ప్రతాప రెడ్డి తెలుగు యూనివర్సిటీ నాంపల్లి క్యాంపస్ స్థలాన్ని మ్యూజియం కోసం వినియోగించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే వార్తల నేపథ్యంలో ఆదివారం క్యాంపస్ లోని తెలుగు తల్లి విగ్రహం దగ్గర విద్యార్థులు పెద్ద ఎత్తున చేరుకొని తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ ఈవెనింగ్ కోర్సులు ప్రస్తుతం మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు నిర్వహిస్తున్న నేపథ్యంలో, క్యాంపస్‌ను బాచుపల్లికి తరలిస్తే ముఖ్యంగా మహిళా విద్యార్థినుల భద్రత, రవాణా సౌకర్యాలు, ఉద్యోగాలు చేస్తూ చదివే విద్యార్థుల ప్రయాణ ఇబ్బందులు వంటి సమస్యలు తలెత్తవచ్చని పేర్కొన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు, దూరవిద్యపై ఆధారపడిన ఉద్యోగులు, గృహిణులు కూడా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశముందని తెలిపారు. క్యాంపస్ మార్పు వల్ల అడ్మిషన్లు తగ్గిపోవడం, తద్వారా కొన్ని కోర్సులు మూసివేతకు గురయ్యే ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా తెలుగు సంస్కృతి, జ్యోతిషం, యోగా, పద్యనాటకం వంటి ప్రత్యేక విద్యా విభాగాల భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు బివి సత్యనారాయణ, ఫణీంద్ర, విద్యార్థులు ప్రకాష్ శర్మ, ఆదిత్య, వినయ్ కుమార్, అజయ్, విజయ్, అరుణ, శారద, ఉదయ్ కిరణ్, కృష్ణమూర్తి, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకానికి గండి?


**-టార్గెట్ పేరుతో తప్పుడు టికెట్లు జారీ చేసిన కండక్టర్**

**-కండక్టర్ ను నిలదీసిన సీసీ కెమెరా టెక్నీషియన్ స్టూడెంట్ సౌమ్య**

**- మహిళ ఆగ్రహం, విచారణకు డిమాండ్**

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూన్ 28 (జర్నలిస్ట్ డైరీ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలులో కొందరు కండక్టర్ల వ్యవహారశైలిపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రయాణికులు ఎక్కిన ప్రదేశానికి బదులుగా వేరే స్టాప్ నుంచి టికెట్లు జారీ చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా ఓ మహిళ స్వర్ణభారత్ ట్రస్ట్ లో సీసీ కెమెరా టెక్నీషియన్ గా నేర్చుకుంటున్న సౌమ్య అనే మహిళ ఆరంగర్ నుంచి మదనపల్లిలో దిగవలసిన ఆమెకు కండక్టర్ అక్కడ స్టాప్ లేదు అనడంతో ఆ మహిళ ఆరంగర్ నుండి శంషాబాద్ వరకు టికెట్ ఇవ్వండి అని కండక్టర్ ను కోరింది. కండక్టర్ మాత్రం శివరాంపల్లి నుండి కిషన్ గూడ వరకు టికెట్ ఇచ్చారు. వెంటనే కండక్టర్ ను ఆ మహిళ నేను శివరాంపల్లి లో బస్సు ఎక్కలేదు..? అక్కడి నుడి మాకు టికెట్ ఎందుకు కొట్టారు. అని నిలదీసింది. అలాగే శివరాంపల్లి లో బయలుదేరిన బస్సు టైమ్ ఏంటి నాకు అందించిన టికెట్ టైమింగ్




చూడండి అని ప్రశ్నించింది. ఆ కండక్టర్ మేము ఇలాగే టికెట్ ఇస్తాం ఎవరు చెప్పుకుంటావో చెప్పుకో... మా ఫోటో వీడియో తీసుకుంటావా...? తీసుకో... అని చెప్పడం జరిగింది. ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న ఉచిత ప్రయాణ పథకం లక్ష్యానికి భంగం కలిగించేలా ఇలాంటి చర్యలు ఉంటే వాటిపై రవాణా శాఖ అధికారులు వెంటనే విచారణ చేపట్టాలని ఆ మహిళ డిమాండ్ చేశారు. టార్గెట్‌ల పేరుతో తప్పుడు టికెట్లు జారీ చేస్తున్నట్లయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఘటనపై ఆర్టీసీ సంబంధి అధికారులు స్పందించి వాస్తవాలు వెలికితీసి, ప్రయాణికుల్లో అపోహలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## అర్ధరాత్రి పేషెంట్ పేరుతో ఆసుపత్రిలోకి వచ్చిన మహిళ్ళు వైద్య సిబ్బందిపై దాడి.

### - పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు.. కేసు నమోదు..




**జర్నలిస్టు డైరీ, ఎల్బీనగర్:** అర్ధరాత్రి పేషెంట్ పేరుతో ఓ హాస్పిటల్కి వచ్చిన మహిళా వైద్య సిబ్బందిపై దాడికి పాల్పడిన సంఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్లో శనివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. సంఘటన వివరాల ప్రకారం. ఎల్బీనగర్లోని ఉన్న శ్రేష్ఠ ఆరెంజ్ హాస్పిటల్లో శనివారం అర్ధరాత్రి సమయంలో వనస్థలిపురం ప్రాంతానికి చెందిన లలిత కరీర కడపునొప్పి ఉందంటూ ఎల్బీనగర్లోని శ్రేష్ఠ ఆరెంజ్ హాస్పిటల్ ఉందంటూ అత్యవసర విభాగానికి వచ్చింది. విధుల్లో ఉన్న వైద్యులు ఆమెకు ప్రాథమిక చికిత్స అందించి పరీక్షలు నిర్వహించగా, ఎలాంటి అనారోగ్య సమస్య లేదని వైద్యులు నిర్ధారించినట్లు హాస్పిటల్ వర్గాలు తెలిపాయి. మహిళ ముందస్తు ప్రణాళికలో బాగంగానే ఒక్కసారిగా ఆగ్రహానికి లోనై వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బందిని అసభ్య పదజాలంతో దూషిస్తూ. విధులకు ఆటంకం కలిగించి, భౌతిక దాడికి పాల్పడింది. ఈ ఘటనతో అత్యవసర విభాగంలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొని, రోగులు, వారి బంధువులు బయాందోళనకు గురైయి వెంటనే డయల్ 100కు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు ఎల్బీనగర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. పోలీసులు అక్కడే ఉన్న సమయంలో కూడా సిబ్బందిపై దాడికి పాల్పడడం జరిగింది. అనంతరం మహిళ తన కారు టీఎస్ 08 హెచి 9824 తను స్వయంగా నడుపుకుంటూ అక్కడి వెళ్లి వనస్థలిపురంలోని సహారా హాస్పిటల్కు చేరుకుంట్లు తెలిసింది. ఈ ఘటన మొత్తం ఆసుపత్రి సీసీటీవీ కెమెరాల్లో నమోదైనట్లు యాజమాన్యం ఎల్బీనగర్ పోలీస్కు పిర్యాదు చేశారు. వైద్యులు. నర్సులు. ఆసుపత్రి సిబ్బందిపై దాడులు ప్రజలకు అందుతున్న అత్యవసర వైద్య సేవలపై ప్రభావం చూపే తీవ్రమైన అంశమని, ఘటనలో ఎవరి ప్రమేయం ఉన్నా వారిని గుర్తించి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి యాజమాన్యం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్బీనగర్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు.

# ఉచిత మెగా వైద్య శిబిరంను ప్రారంభించిన గాంధీ

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూన్ 28 (జర్నలిస్ట్ డైరీ) :** హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్.యం.టి శాతవాహన నగర్ కాలనీ లోని కమ్యూనిటీ హాల్ హెచ్.యం.టి శాతవాహన నగర్ సంక్షేమ సంఘము వారి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ హోలిస్టిక్ హాస్పిటల్,ఏషియన్ ఇనిస్ట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ & యూరాలాజీ, రీ వైటల్ డెంటల్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం ను తాజా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పియేసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ... హెచ్.యం.టి శాతవాహన నగర్ సంక్షేమ సంఘము వారి ఆధ్వర్యంలో శ్రీ శ్రీ హోలిస్టిక్ హాస్పిటల్,ఏషియన్ ఇనిస్ట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ ఙ యూరాలాజీ, రీ వైటల్ డెంటల్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం చాలా అభినదనియం అని, నాలుగు ఆసుపత్రులతో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయం అని, కాలనీ వాసులకు చక్కటి వేదిక అని ,అన్ని రకాల పరీక్షలకు చేసుకోవడానికి అవకాశం కల్పించడం జరిగినది. ఇక్కడి పరిసర ప్రాంత పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని,.రోజువారి జీవనశైలిలో ప్రజలు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని, దీనిని నివారించేందుకు వైద్య శిబిరం ఎంతగానో తోడ్పడుతుంది అని ్రాజ చైర్మన్ గాంధీ గారు తెలియచేసారు. ఇందులో భాగంగా. స్పెషలిస్ట్ మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం



జరిగినది అని, 2ఎ ఈకో ,క్యాన్సర్ స్క్రీనింగ్, ఈ సి.జి, జనరల్ మెడిసిన్ సంబంధించిన వైద్యులు ,స్త్రీల వైద్యులు , చిన్న పిల్లల వైద్యులు,ఎముకలకు సంబంధించిన వైద్యులు, చర్మ వైద్యులు, నేత్ర వైద్యులు, దంత వైద్యులు న్యూ రాలజిస్ట్,ఈ, వైద్యులు పాల్గొని ఉచిత వైద్య పరిక్షలతో పాటు మందులు కూడా ఉచితంగా అందించడం అభినందనీయం అని , ఆరోగ్యమే శ్రీరామ రక్ష అని, ముందస్తు గా అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో ముఖ్యమని, డాక్టర్లను శాలువతో సన్మానించడం జరిగినది. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో 18 రకాల రక్త పరీక్షలు, బీపీ, షుగర్,గైనకలజీ, ఆర్థో,ECG,ENT, దంత పరీక్షలు, కంటి పరీక్షలు, ఎక్సరే అర్హులైన వారికి ఉచిత కళ్ళజోడులు, ఉచిత మందులు పంపిణీ వంటి మొదలగు సేవలు ఒకే చోట ఏర్పాటు చేయడం జరిగినది అని ,పేద ప్రజలు ఈ ఉచిత వైద్య సేవలు వినియోగించుకోవడం చాలా అభినందనియమని ఆరోగ్యం వ్యాపారంగా మారిన ఈ రోజుల్లో సామాజిక దృక్పథంలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభించడం అభినందనీయమని ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం చాల గొప్ప విషయం అని, పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. పేద ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం మంచి కార్యక్రమం అని తెలియచేసారు .మానవతా దృక్పతం తో ఉచితంగా మందులు పంపిణి చేసి పేదల వద్దకు నాణ్యమైన వైద్యాన్ని అందించడం ప్రభుత్వ లక్ష్యం అని ,ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యము పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని తెలియజేసారు. ఈ ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించిన నిర్వాహకులను, డాక్టర్లను ప్రత్యేకంగా అభినదించడం జరిగినది. ప్రతి ఒక్కరు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని అంతే కాకుండా సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి., ఎమీ శాతవాహన నగర్ కాలనీ ప్రెసిడెంట్ రత్నప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ బాబురావు, ప్రధాన కార్యదర్శి యాదిరెడ్డి, కార్యనిర్వహక కార్యదర్శి వెంకటరావు, కార్యనిర్వహక కార్యదర్శి రామనాథం, రామకోటేశ్వరరావు హెచ్.బి. యస్ అధ్యక్షులు, హనుమంత రాజు హెచ్.బి. యస్ డైరెక్టర్, రామ్మోహన్ రావు, అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత భారత్ మన లక్ష్యం



**నాగారం, జూన్ 28:-(జర్నలిస్ట్ డైరీ)** బోగారం గ్రామంలో ఆదివారం జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన మేడ్చల్ జిల్లా రూరల్ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి కొలిచెలిమి కృష్ణ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 ఏళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పక వేయించాని కోరారు.

# అర్హులైన పేదలకే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించాలి

### షాద్‌నగర్ సీపీఎం పట్టణ కార్యదర్శి శ్రీను నాయక్ డిమాండ్

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూన్ 28 (జర్నలిస్ట్ డైరీ)** అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించి, కాలనీలో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి శ్రీను నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో డబుల్ బెడ్‌రూమ్ గృహాలను సందర్శించిన సందర్భంగా కాలనీవాసులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. ఇప్పటికే సొంత ఇళ్లు ఉన్న కొందరికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించారని, వారు అక్కడ నివసించకుండా ఇళ్లకు తాళాలు వేసి ఉంచారని అన్నారు. మరోవైపు నిజంగా ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇళ్లు కేటాయించకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అర్హుల ఎంపికలో ప్రభుత్వం, సంబంధిత అధికారులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు.
కాలనీలో కరెంటు, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాలు సరిగా లేవని, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని అన్నారు. ఎక్కడ చూసినా చెత్త కుప్పలు, మురుగునీరు నిల్వ ఉండటం వల్ల ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రాత్రి వేళల్లో దొంగతనాల భయం పెరిగిందని, పోలీసు శాఖ ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించాలని కాలనీవాసులు కోరినట్లు తెలిపారు. కాలనీలో స్థానికులతో పాటు ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి



వలస వచ్చిన కార్మికులు కూడా నివసిస్తున్నారని చెప్పారు.డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపుపై సమగ్ర విచారణ జరిపి, నిజమైన అర్హులను గుర్తించి వారికి ఇళ్ల హక్కు పత్రాలు అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని సమస్యలను పరిష్కరించడంతో పాటు అర్హులకే ఇళ్లు కేటాయించేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం, తాగునీటి సౌకర్యం, పూర్తి స్థాయి డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు వంటి పనులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పి. లక్ష్మి, పారిజాత రాజు, ఆంజనేయులు గౌడ్, మహమ్మద్ బాబు, అంజమ్మ, పార్వతమ్మ, కావాలి రాజు, శీను, కె. మహేశ్వరి, ఎస్. లక్ష్మి, నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కీసర సర్కిల్ 1లో పోలియో చుక్కల కార్యక్రమం



**నాగారం, జూన్ 28:-(జర్నలిస్ట్ డైరీ)** కీసర సర్కిల్ 1 ఆఫీసు ప్రాంగణంలో చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఆదివారం నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమంలో కీసర మండల సామాజిక సేవా కార్యకర్త తుడుం శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయించడం, తల్లిదండ్రులకు పోలియో నిర్మూలనపై అవగాహన కల్పించడం జరిగింది.

ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలందరూ సహకరించి విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం ఉద్దేశించి కీసర గ్రామ పంచాయతీ మాజీ వార్డ్ సభ్యులు రాగుల రమేష్ ముదిరాజ్, శీలం మల్లేష్,, చిలుక ప్రవీణ్‌లి మాట్లాడుతూ విజయవంతం కావడంలో సహకరించిన వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది మరియు స్థానిక ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో బారి స్థాయిలో ప్రజలు చిన్నారులు పాల్గొన్నారు.

# బీసీల ఐక్యతే సమాజాభివృద్ధికి బాట

### - డాక్టర్ పుంజాల వినయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జాతీయ బీసీ సేన నేతలు

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూన్ 28 (జర్నలిస్ట్ డైరీ) :** బీసీ సమాజం రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో మరింత బలోపేతం కావాలంటే ఐక్యతతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని సంవిధాన్ బచావో ఆల్ ఇండియా చైర్మన్ డాక్టర్ పుంజాల వినయ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన ఫామ్‌హౌస్‌లో జాతీయ బీసీ సేన రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, షాద్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్యాట జయ శ్రీకాంత్ తన బృందంతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీ సేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక, సేవా కార్యక్రమాల గురించి జయ శ్రీకాంత్ డాక్టర్ వినయ్ కుమార్‌కు వివరించారు.
అనంతరం బీసీల అభ్యున్నతి, భవిష్యత్ కార్యాచరణ, సామాజిక సాధికారత, రాజకీయ ప్రాధాన్యత పెంపు వంటి అంశాలపై ఇరువురి మధ్య సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ పుంజాల వినయ్ కుమార్ మాట్లాడుతూ, తన తండ్రి దివంగత పుంజాల శివశంకర్ బీసీల సంక్షేమం కోసం చేసిన సేవలను స్మరించుకున్నారు. బీసీ వర్గాల అభివృద్ధి కోసం సమిష్టి కృషి అవసరమని, కులాలు, ప్రాంతాల పేరుతో విభజన కాకుండా ఒకే వేదికపైకి వచ్చి తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు.



రాజకీయంగా, ఆర్థికంగా, విద్యా పరంగా బీసీలు మరింత ముందుకు రావడానికి సంఘటిత శక్తి ఎంతో అవసరమని పేర్కొన్నారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. బీసీ సమాజ అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.జాతీయ బీసీ సేన నాయకులు మాట్లాడుతూ, బీసీల హక్కుల సాధన, సామాజిక న్యాయం, విద్యా మరియు ఉపాధి అవకాశాల పెంపు కోసం సంస్థ నిరంతరం పనిచేస్తోందని తెలిపారు. సమాజంలోని వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వ పథకాలు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దేవరంపల్లి ఉపసర్పంచ్ మున్నూరు మహేందర్, గంగ్రాతి బాలకృష్ణ, ఎంగన్నోళ్ల ప్రవీణ్ కుమార్, చక్రి, శ్రీధర్, అనిల్, శేఖర్, నరేష్, భాను తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

# కైదమ్మ కుంట చెరువు లో జరుగుతున్న సుందరికరణ సంరక్షణ,అభివృద్ధి పనులను పరిశీలించిన గాంధీ

**రంగారెడ్డి జిల్లా బ్యురో, జూన్ 28 (జర్నలిస్ట్ డైరీ)** హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని కైదమ్మ కుంట చెరువు లో జరుగుతున్న సుందరికరణ, సంరక్షణ,అభివృద్ధి పనులను చెరువు చుట్టుపక్కల కాలనీ వాసులు, వాకర్స్ తో కలిసి పరిశీలించిన పియేసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్బంగా గాంధీ మాట్లాడుతూ... కైదమ్మ కుంట చెరువు ను మల్లిగవాడ్ ఫౌండేషన్ సౌజన్యంతో సుందరికరణ, సంరక్షణ,అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుంది అని, కైదమ్మ కుంట చెరువు ను సుందర శోభిత వనంగా తీర్చిదిద్దుతామని, చెరువును అన్ని రంగాలలో అభివృద్ధి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, వాకర్స్ తో చెరువు కట్ట పై కలియ తిరిగి ,చేపట్టాల్సిన అభివృద్ధి పనుల పై వివరించడం జరిగినది అని, చుట్టుపక్కల కాలనీ వాసులు , వాకర్స్ కి ఇబ్బంది లేకుండా చూస్తామని, వాకర్స్ ఉదయం, సాయంత్రం వాకింగ్ చేసుకోవడానికి వీలుగా అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని తెలియచేశారు . చక్కటి ఆహ్లాదకమైన వాతావరణం కల్పిస్తామని , వర్షాకాలం లో వచ్చే వరద నీటి నీ ఒడిసిపట్టుకోవాలని, చెరువు ఇన్ లెట్ లో చెత్త చెదారం లేకుండా చూడాలని, ఇన్ లెట్ ,ఔట్ లెట్ లను సరి చేయాలని,నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలని, చెరువు చుట్టు జరుగుతున్న ఫెన్సింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, చెరువు లో కలుషిత నీరు కలవకుండా చేపడుతున్న డ్రైనేజి వ్యవస్థ మల్లింపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన డ్రైనేజి వ్యవస్థ మల్లింపు పైప్ లైన్ నిర్మాణం పనులకు వేగం పెంచాలని,పనులు నాణ్యత ప్రమాణాల తో చేపెట్టాలని,నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని తెలియచేసారు, చుట్టుపక్కల కాలనీల నుండి వచ్చే మురుగు నీరు చెరువులో కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రజలకు , చెరువు చుట్టుపక్కల నివసిస్తున్న కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని, మురుగు నీటి మల్లింపు పైప్ లైన్ ద్వారా చెరువులో కలుషిత నీరు కలవకుండా





సస్యశ్యామలం గా , చక్కటి ఆహ్లాదకరం గా చెరువు ను పూర్తి స్థాయిలో తీర్చిదిద్దుతామని , చెరువు చుట్టూ పక్కల కాలనీల ప్రజలకు ఎంతగానో సాంత్వన నేటితో చేకూరింది అని తెలియచేసారు , ప్రజల ఇబ్బందులను పరిగణలోకి తీసుకుని పనులు వేగవంతం చేయాలని, పనులు నాణ్యత ప్రమాణాల తో చేపట్టాలని తెలియచేసారు. అదేవిధంగా చెరువు సుందరికరణ లో భాగంగా చెరువు కట్ట పటిష్టం పరిచేలా పునరుద్ధరణ , మురుగు నీరు చెరువు లో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి మల్లింపు పైప్ లైన్ నిర్మాణం మరియు అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం ,పునరుద్దరణ పనులు, వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడుతామని తెలియచేసారు. చెరువు సంరక్షణ లో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సిగ్ (కంచె) నిర్మాణం మరియు చెరువు యొక్క అలుగు నిర్మాణము మరియు చెరువు సుందరికరణ పనులు చేపడుతున్నాం అని ,చెరువు సుందరికరణ మరియు అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని అధికారులకు తెలియచేశారు అదేవిధంగా ప్రణాళిక తో పనులు చేపట్టాలని తెలియచేసారు . అదేవిధంగా చెరువులను సంరక్షణిచడమే ధ్యేయంగా పనిచేస్తున్నాం అని అన్నారు. అదేవిధంగా కైదమ్మ చెరువును సుందరవనం గా ,శోభితవర్ణం గా తీర్చిదిద్దుతామని, అదేవిదంగా చెరువు ల చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెరువు ల ను సంరక్షిస్తామని తెలియచేసారు .చెరువు ల మల్లింపు పైప్ లైన్ నిర్మాణం పనుల గూర్చి అధికారులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది .చెరువు అపరిశుభ్రం వలన పేరుకుపోయిన గుర్రపు డెక్క వలన దోమల పెరగడం వలన స్థానికులకు ఏర్పడుతున్న ఇబ్బందులను ,అనారోగ్యాలకు గురవడం స్థానికులు పలుమార్లు ఎమ్మెల్యే కి పిర్యాదు చేయడం వలన దీనికి స్పందించిన చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క ను తొలగించి, చెరువును శుభ్రపరిచి సుందరీకరణ చేసిన సంగతి విదితమే .అదేవిధంగా ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని చెప్పడం జరిగినది , తామర పువ్వులను పెంచి కలుషితం కాకుండా చెరువును సుందరీకరిస్తామని చెప్పటం జరిగినది .చెరువులను సుందరీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ,చెరువులు కలుషితం కాకుండా మరియు కబ్జాలకు గురికాకుండా చెరువులను పూర్తి స్థాయి లోసంరక్షిస్తామని , చెరువు చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేసి వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేసి ,ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని,అలాగే నియోజకవర్గం లోని అన్ని చెరువులను పూర్తి స్థాయిలో సుందరీకరిస్తామని ్రాూజ చైర్మన్ గాంధీ గారు చెప్పటం జరిగినది చెరువుల పరిరక్షణకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని తెలియచేసారు.
ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు, కాలనీ వాసులు, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

# నాగారం డివిజన్ లో పల్స్ పోలియో....



**నాగారం, జూన్ 28:-(జర్నలిస్ట్ డైరీ)** పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం కావాలని, ప్రతి చిన్నారికి రెండు చుక్కలు తప్పనిసరి
గా ఈరోజు పల్స్ పోలియో కార్యక్రమం వేయాలని పలువురు కోరారు. ఆదివారం నాగారం డివిజన్ పరిధిలోని కరీంగూడ స్కూల్లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో నాగారం డివిజన్కు చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి తల్లిదండ్రులు తమ ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా అందరూ సహకరించాలని కోరారు. పల్స్ పోలియో ప్రతి చిన్నారికి రెండు చుక్కలు, ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని కోరారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పై అపవాలు వద్దు దశరథ నాయక్.



**జర్నలిస్టు డైరీ, ఎల్బీనగర్ :** ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) తో ఎలాంటి అపోహాలు పెట్టుకోవద్దని లేబర్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు ఎం. దశరథ నాయక్ ప్రజలను కోరారు. ఆదివారం హైదరాబాద్ బషీరాబాగ్ లో ఆయన మాట్లాడారు. రోహింగ్యాల ఓట్లు తొలగింపునకు, రెండు మూడు చోట్ల ఓట్లు ఉంటే, ఒకే ప్రాంతంలో ఉండేలా చేయడం, దొంగ ఓట్లు తొలగించడానికి, ఓటర్ జాబితాలో ఓటర్ల ఫోటోలు స్పష్టత కనబడేలా చేయడం సర్ పని అని పేర్కొన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో సర్ సర్వేలో పాల్గొనే బిఎల్ఓలకు నిజాయితీగా, పారదర్శకంగా సహకరించాలని ప్రజలను కోరారు. అవినీతిలో మునిగి తేలుతూ కోట్లాది రూపాయలు దోచుకుంటున్న పలువురు రాజకీయ నాయకులు, అధికారులపై జరిగే ఈడి, సిబిఐ లాంటి దాడుల తరహాలోనే రోహింగ్యాల ఓట్ల ఏరివేతకు, దొంగ ఓట్ల తొలగింపునకు సర్ మన ముందుకు వచ్చిందని, అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని దశరథ నాయక్ విజ్ఞప్తి చేశారు.

# కీసరలో పోలియో చుక్కల కార్యక్రమం...

**నాగారం, జూన్ 28:-(జర్నలిస్ట్ డైరీ)** కీసరలో ఆదివారం నిర్వహించిన పోలియో కార్యక్రమం లో కీసర గుట్ట ట్రస్ట్ మాజీ మెంబర్ రాగుల రమేష్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కీసర గ్రామ పంచాయతీ మాజీ వార్డ్ సభ్యులు శీలం మల్లేష్, కీసర మండల సమాజిక సేవా కార్యకర్త తుడుం శ్రీనివాస్, మాజీ వార్డ్ సభ్యులు చిలుక ప్రవీణ్ లు పాల్గొన్నారు.



# లేఅవుట్ చేసి పేదలు స్థలాలు కొనుక్కుంటున్నప్పు ఇది ఆర్కియాలజీ భూమి అని గుర్తుకు రాలాదా-ఎంపి ఈటెల రాజేందర్...

**నాగారం, జూన్ 28:-(జర్నలిస్ట్ డైరీ)**
బోయినపల్లి డివిజన్ అస్మత్ పేట గ్రామంలో సర్వేనెంబర్ 1 భూమిని ఆర్కియాలజీ భూమి అని, ప్రైవేటు భూమి అని ఇప్పుడు అంటున్నారు.
అనేక సంవత్సరాలుగా హమాలీలు ఆటో డ్రైవర్లు ఇళ్లలో పనిచేసే వారు తక్కువ రేట్ కి వస్తుంది అని 60 గజాల భూములు కొనుక్కున్నారని మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ అన్నారు. ఆర్కియాలజీ భూమి పేరుతో పేదల ఇండ్ల స్థలాలను ప్రభుత్వం తిరిగి తీసుకునే నేపథ్యంలో బాధితులు ఆదివారం ఆందోళన చేసారు. ఈ సందర్భంగా వారికి ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు.
ఒక తరం రక్తాన్ని చెమటగా మార్చి ఇల్లు కట్టుకున్నారు.
ఆనాడు లేఅవుట్ చేస్తున్నప్పుడు ఇది ఆర్కియాలజీ భూమి అని కనిపించలేదా.
నీకు దమ్ము నిజాయితీ ఉంటే ఆనాడు దొంగతనంగా లేఅవుట్ చేసిన వారి మీద చర్యలు తీసుకునే ప్రయత్నం చేయండి.
అంతే తప్ప పేదవారి ఇళ్లను కూల్చివేస్తే ఖబర్దార్ అని ఆయన హెచ్చరిస్తున్నాను.
50 గజాల స్థలాలను కొనుక్కున్న పేదవారి స్థలాలను గుంజుకోవద్దని,
బ్రోకర్ల చేతిలో, కబ్జాదారుల చేతిలో ఉన్న భూమిని గుంజుకోండని, దాంట్లో పేదవారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కట్టించండి తప్ప కష్టపడ్డ నిరుపేదల



ఇళ్లను కూల్చివేసే అధికారం మీకు ఎవరు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. మీ లాగానే గత ముఖ్యమంత్రులు ఉండి ఉంటే పేదలకు గజం జాగా దక్కేది కాదు. ఇల్లు కట్టుకునేవారు కాదు.
హైదరాబాద్ లో ఇన్ని బస్తీలు వెలిసేవి కావు.
రేవంత్ రెడ్డి కొత్తగా సీఎం అయినట్టు, ఈయనే సత్య హరిశ్చంద్రుడు అన్నట్టు పిచ్చి పనులు చేస్తే మంచిది కాదు అని హెచ్చరిస్తున్నాను.
పోలీసులకు అధికారులు పోలీసు ఫోర్సు పంపించండి అనగానే పంపిస్తున్నారు. గుండాలను, ఖూనీ కోరులను, కబ్జాదారులను కంట్రోల్ చేయాల్సిన



పోలీసులు పేదల ఇళ్లను కూలగొడుతుంటే అండగా ఉండటం శోచనీయం అన్నారు.
పోలీసు వ్యవస్థకు ఇది మచ్చ లాంటిది.
హైడ్రా పేదల కళ్లలో మట్టి కొట్టకండి.
అస్మత్ పేట భూముల లే అవుట్ చేసిన వారిని, దాని వెనుక ఉన్న రాజకీయ నాయకులు, అనుమతి ఇచ్చిన అధికారులు అందరినీ జైల్లో పెట్టాలన్నారు.
60 గజాలు కొన్న పేదలకు రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేసారు. కంటోన్మెంట్ 57, 157 సర్వే నంబర్ లో వివాదాస్పద భూమిలో ఈ ప్రభుత్వం లే అవుట్ కి అనుమతి ఇచ్చింది. వచ్చే ప్రభుత్వం దీనిని మళ్లీ రద్దు చేస్తుందేమో. అందుకే పేద ప్రజలారా వివాదాస్పద భూములను కొనుగోలు చేయకండి ఇబ్బందులు పడకండి అని ఆయన బాధితులను కోరారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన కప్పపహాడ్ సర్పంచ్ బింగీ గీత రాములు



**ఇబ్రహీంపట్నం(జూన్ 28) జర్నలిస్ట్ డైరీ.** పిల్లల ఆరోగ్యమే కుటుంబానికి నిజమైన సంపద అని,పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి తల్లిదండ్రి భాగస్వామి కావాలి అని కప్పపహాడ్ గ్రామ సర్పంచ్ బింగీ గీత రాములు అన్నారు.ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని రెండు పోలియో కేంద్రాల్లో ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ప్రతి తల్లిదండ్రి బాధ్యత అని, పోలియో రహిత సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నియోజకవర్గం అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్, జిల్లా నాయకులు ఉడుతల నర్సింహా, ఉడుతల శంకరయ్య గౌడ్, వార్డు సభ్యులు పల్లపు విజయ శేఖర్, మండల యువ నాయకులు జంగలి రాజా శేఖర్, బుట్టి శివ ముదిరాజ్, నిట్టు కుమార్, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొడంగల్‌లో తెలంగాణ ఉద్యమకారుల కోలాహలం

**-కొడంగల్ లో సీఎం చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం**

**-ఉద్యమకారుల సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తా అని ఉద్యమకారులకు భరోసానిచ్చిన మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్**

**జర్నలిస్ట్ డైరీ కొడంగల్ జూన్ 28:-** కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (ఝఖఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి విచ్చేసిన ఉద్యమకారుల ఫోరం జిల్లాల అధ్యక్షులకు కొడంగల్ మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ పీసీసీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కృష్ణం రాజ్ కలిసి శాలువాలు కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు.నియోజకవర్గ సరిహద్దుల నుంచే ఉద్యమకారులకు స్థానిక నాయకులు ఘనస్వాగతం



పలికారు.అనంతరం కొడంగల్ పట్టణంలోని ప్రధాన కూడలి అయిన అంబేద్కర్ చౌరస్తా వద్ద భారీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ నేతృత్వంలో సమైక్యంగా తరలివచ్చిన 33 జిల్లాల అధ్యక్షులు ముఖ్య నేతలు తొలుత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.తెలంగణ సాధనలో ఆ తర్వాతి కాలంలో ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేరుస్తూ ప్రజా రంజక పాలన అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతగా ఈ సందర్భంగా భారీ పాలాభిషేకం నిర్వహించారు.చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి ఉద్యమకారులు స్థానిక నాయకులు క్షీరాభిషేకం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలని ఉద్యమకారుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీకి తామంతా అండగా ఉంటామని వచ్చే ప్రతి ఎన్నికలలో ఉద్యమకారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి మళ్ళొక్కసారి రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగ గెలిపించుకుంటాం అని తెలిపారు.ఈ సందర్భంగా ఉద్యమ నేతలు పెద్ద పెట్టున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో 33 జిల్లాల నుంచి తరలివచ్చిన ఫోరం అధ్యక్షులు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,కొడంగల్ మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పీసీసీ యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు నియోజకవర్గ పరిధిలోని తెలంగాణ ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.'

## "సర్" కార్యక్రమాన్ని పరిశీలించిన డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్



**నాగారం, జూన్ 28:-(జర్నలిస్ట్ డైరీ)**
మల్కాజిగిరి మునిసిపల్ కార్పొరేషన్ ఘట్‌కేసర్ సర్కిల్ పోచారం డివిజన్ నారపల్లి ప్రాంతంలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాన్ని మేడ్చల్--మల్కాజిగిరి డీసీసీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ బీఎల్‌ఓలు, బీఎల్‌ఏలుతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ ఓటరు నమోదు ప్రక్రియను బీఎల్‌ఓలు ఇంటింటికీ వెళ్లి పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని, ఓటరు జాబితాలో ఖచ్చితత్వం ఉండేలా అవసరమైన వివరాలను జాగ్రత్తగా సేకరించాలని అధికారులకు సూచించారు. ప్రజలు బీఎల్‌ఓలు అందజేసే ఎన్యుమరేషన్ ఫారమ్‌ను పూర్తి వివరాలతో సక్రమంగా నింపి సమర్పించాలని కోరారు. అలాగే 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.
ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి పౌరుడు ఈ ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో భాగస్వామి కావడం ద్వారా ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందేందుకు సహకరించాలని తోటకూర వజ్రేష్ యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాక్షులు వేముల మహేష్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ కృష్ణారెడ్డి, ఏనుగు జలంధర్ రెడ్డి, పోచారం మున్సిపల్ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఘట్కేసర్ మండల్ అధ్యక్షులు కర్రే రాజేష్, సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, బాబురావుగౌడ్, బూజీ రెడ్డి, కట్ట ఆంజనేయులు గౌడ్, వెంకటేష్ గౌడ్, గణేష్ యాదవ్, రాజు, అంజన్ గౌడ్, వినోద్, బీఎల్‌ఓలు, బీఎల్‌ఏలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కల్పిస్తాం

**-మంత్రి జూపల్లి కృష్ణారావు హామీ**
**-ఇందిరా పార్క్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం**
**-ఇందిరా పార్క్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం**
**-ఉద్యమకారులకు ఇంటి స్థలం, పింఛన్, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్**
**-ఉద్యమకారుల హక్కుల సాధనకు సంఘటిత పోరాటం అవసరం**
**-తెలంగాణ కోసం పోరాడిన ప్రతి ఉద్యమకారుడిని గుర్తించాలి**
**-షాద్ నగర్ ఉద్యమకారుడు, ఉద్యమకాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పి. వెంకట్ రాంరెడ్డి**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూన్ 28 (జర్నలిస్ట్ డైరీ) :**
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు సముచిత గుర్తింపు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో ఇందిరా పార్క్‌లో నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, కేకే కమిటీ సభ్యుడు మోతే శోభన్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకులు, వివిధ జిల్లాలకు చెందిన ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల వెల్ఫేర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పి. వెంకట్ రాంరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ జీవితాలను అంకితం చేసిన ఉద్యమకారులకు ఇప్పటికీ సరైన గుర్తింపు లభించలేదన్నారు. ఉద్యమ కారులకు 250 గజాల ఇంటి స్థలం, గృహ నిర్మాణానికి ఆర్థిక సహాయం, గుర్తింపు కార్డులు, నెలవారీ పింఛన్ అందించాలనే ప్రధాన డిమాండ్లతో ఈ సమ్మేళనం నిర్వహించినట్లు తెలిపారు.
తెలంగాణ ఉద్యమం శతాబ్ద కాలంలో జరిగిన గొప్ప ప్రజా ఉద్యమాల్లో ఒకటని పేర్కొంటూ, ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులు, యువత, ఉద్యోగులు, కార్మికులు, ప్రజా సంఘాల నాయకులు అందరికీ ప్రభుత్వం న్యాయం చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ఉద్యమంలో అమరులైన వారికి ఘన నివాళులు అర్పిస్తూ, వారి త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యం లభించలేదని, కొద్దిమందికి మాత్రమే పరిమిత అవకాశాలు కల్పించారని విమర్శించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు చర్యలు చేపట్టడం స్వాగతించదగిన విషయమని అన్నారు. కేశవరావు కమిటీ ద్వారా ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియ చేపట్టడాన్ని తెలంగాణ ఉద్యమకారుల సంఘం స్వాగతిస్తోందని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమకారులు సంఘటితంగా ఉండి తమ హక్కుల సాధన కోసం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని గుర్తించి వారికి రావాల్సిన గౌరవం, సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

**ఉద్యమకారుల ప్రధాన డిమాండ్లు**
- ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలి
- గృహ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించాలి
- ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలి
- నెలవారీ పింఛన్ సౌకర్యం కల్పించాలి

అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, డాక్టర్ పిడమర్తి రవిలను పి. వెంకట్ రాంరెడ్డి ఘనంగా సన్మానించారు.
ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పి. వెంకట్ రాంరెడ్డి, కౌన్సిలర్ కె. దిలీప్ కుమార్, విద్యార్థి నేత జాంగారి రవి, జాంగారి నర్సింహులు, అదెట్ల రాజు, కుడుముల మల్లేష్, సునీల్ రెడ్డి, మహేందర్, దాసరి శివ తదితరులు పాల్గొన్నారు..

## నాగారం ఓల్డ్ విలేజ్ లో ఓటర్ల నమోదు పత్రాలు పంపిణీ....

**- పరిశీలించిన నాగారం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి.....**



**నాగారం, జూన్ 28:-(జర్నలిస్ట్ డైరీ)**
నాగారం డివిజన్ పరిధిలోని ఓల్డ్ విలేజ్, బూత్ నంబర్ 216లో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని బీఎల్‌ఓ అనురాధతో కలిసి నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు, మార్పులు, తొలగింపులు తదితర ప్రక్రియలు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పారదర్శకంగా కొనసాగుతున్నాయా అనే అంశాలను పరిశీలించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సతీష్ గౌడ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముప్పు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరుగా నమోదు కావడం ప్రజాస్వామ్యానికి ఎంతో ముఖ్యమని, ఓటరు జాబితాలో ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సంబంధిత బీఎల్‌ఓను సంప్రదించి సరిదిద్దుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనకు ఎన్నికల సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని కోరారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆత్మగౌరవ సమ్మేళనంలో పాల్గొన్న తింగిలి గోపాల్

**జర్నలిస్ట్ డైరీ హైదరాబాద్ జూన్ 28:-**
హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వేదికగా నిర్వహించిన తెలంగాణ ఆత్మగౌరవ సమ్మేళన సమావేశంలో మక్తల్ నియోజకవర్గం మక్తల్ పట్టణ కేంద్రానికి చెందిన తింగిలి గోపాల్,ఉట్కూర్ మండలం చిన్నపోర్ల గ్రామానికి చెందిన దామిడి నర్సిములు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఉద్యమ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు పిడమర్తి రవి అన్న అధ్యక్షతన జరిగిన ఈ మహాసభకు తింగిలి గోపాల్ మక్తల్ నుండి తన మద్దతుదారులతో కలిసి తరలివచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమం సమయంలో తాము ఎంతగానో కష్టపడి పని చేసి జైలు జీవితాన్ని గడిపిన ఎన్ని ఇబ్బందులు ఎదురైనా అప్పటి ఆంధ్ర పాలకులను ఎదిరించి నీళ్లు నిధులు నియమాలు అనే నినాదంతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్టంలో కల్వకుంట్ల కుటుంబం గద్దెను ఎక్కి పది సంవత్సరాలు రాష్టాన్ని పాలించిన ఒక్కరోజు కూడా ఉద్యమకారులను పట్టించుకున్న పాపాన పోలేదు అని వాపోయారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకొని ఉద్యమకారులకు అండగా ఉండి వారి డిమాండ్స్ నెరవేర్చటానికి కృషి చేస్తున్న అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులు



ఎల్లప్పుడూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఋణపడి వుంటారు అని వారి గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని ప్రతి ఉద్యమకారుడు నేడు రేవంత్ రెడ్డి వెంబడి ఉంటామని రానున్న రోజుల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రికి వెన్నంటూ ఉంటూ వచ్చే ఎన్నికలలో కూడా రేవంత్ రెడ్డిని గెలిపించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రిని చేస్తాం అని ధీమా వ్యక్తం చేసారు తెలంగాణ ఉద్యమం సమయంలో తమ స్వంత డబ్బులు పెట్టి సభలు సమావేశాలు పెట్టినమని తెలంగాణ ఉద్యమం నుండి గత బిఆర్ఎస్ ప్రభుత్వం వున్నప్పటి వరకు ఉద్యమకారులకు ఒక్కరూపాయి కూడా ప్రయోజనం చేకూరాలేదు అని స్వంత ఆస్తులు అమ్ముకొని ఉద్యమ సమయంలో డబ్బులు ఖర్చు చేశామని మక్తల్ నియోజకవర్గం తెలంగాణ ఉద్యమకారుడు తింగిలి గోపాల్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చాక ఉద్యమకారులను గుర్తించి ఉద్యమకారులకు న్యాయం చేసే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని తింగిలి గోపాల్ తెలిపారు. తెలంగాణ ప్రజల హక్కులు,ఆత్మగౌరవ పరిరక్షణే ధ్యేయంగా సాగిన ఈ సమావేశంలో తింగిలి గోపాల్ చురుగ్గా పాల్గొని తన గళాన్ని వినిపించారు. పిడమర్తి రవి నేతృత్వంలో సాగే ప్రతి ఉద్యమానికి కమిటీ బలోపేతానికి మక్తల్ నియోజకవర్గం నుండి అలాగే ఉట్కూర్ మండలం నుండి ఎల్లప్పుడూ ముందుంటామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ సమ్మేళనంలో తింగిలి గోపాల్,చిన్నపోర్ల గ్రామానికి చెందిన దామిడి నరసింహులుతో పాటు పెద్ద సంఖ్యలో ఉద్యమకారులు నాయకులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్



**నాగారం, జూన్ 28:- (జర్నలిస్ట్ డైరీ)**
కాప్రా గాంధీనగర్లో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలను మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ వేసారు. రెండు చుక్కలు మీ చిన్నారుల జీవితానికి శ్రీరామ రక్ష అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జి సత్యనారాయణ, తన్నీరు శ్రీహరి, మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు

**జర్నలిస్ట్ డైరీ కొడంగల్ జూన్ 28 :-**
నియోజకవర్గంలోని దౌల్తాబాద్ మండల కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ బి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. అలాగే దౌల్తాబాద్ మండలం సుల్తాన్ పూర్ గ్రామంలో సర్పంచ్ బాలపోల్లా వెంకటమ్మ పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భముగా డాక్టర్ అమూల్య ప్రియదర్శిని మాట్లాడుతూ మండలంలో ని వివిధ గ్రామాలలో ఉన్న ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వెయ్యాలని మండల కేంద్రంలో ఐదు సంవత్సరాల పిల్లలు 5904 ఉన్నారని అందులో 5667 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడం



జరిగిందని (96%) మిగతా వారికి సోమవారం వేయడం జరుగుతుందని తెలిపారు. దౌల్తాబాద్ గ్రామంలో వైద్య సిబ్బంది ఏఎన్ఎమ్ అనిత అంగన్వాడీ టీచర్ సంగీత స్థానిక ఉప సర్పంచ్,సుల్తాన్



పూర్ గ్రామంలో సర్పంచ్ బాలపోల్లా వెంకటమ్మ,ఉప సర్పంచ్ గుడ్డిపిల్లా మహేశ్వరీ వెంకటప్ప,మాజీ సర్పంచ్ ఎర్రవిల్లా లక్ష్మప్ప,అంగన్వాడీ టీచర్ తలారి అలివేలు మంగమ్మ,4వ వార్డు మెంబెర్ జగతి అశోక్,బాలపోల్లా కిష్టయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

Printed, Published and Owned by SITARALLA SRIRAMULU and Printed at M/s SRI DIVYA PRINTERS, Plot No. 33 & 34, 2nd Floor, Vasthu Colony, LB Nagar, Ranga Reddy, Telangana - 500074 and Published at H.No. 10-1-101/10. Bhagya Nagar Colony, Lingojiguda, Saroornagar, Ranga Reddy, Telangana - 500035. EDITOR: SITARALLA SRIRAMULU , RNI. No. TELTEL/2015/62524. Cell: 9966443465